## వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగాలి



2లో...


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శుక్రవారం 09, సెప్టెంబర్, 2022 16 పేజీలు


# రెచ్చిపోతున్న క్రషర్ గ్యాంగ్‌స్టర్స్

2లో..

- లీజు గోరంత.. ఆక్రమణలు కొండంత
- వందల కోట్ల విలువైన అసైన్డ్ భూములను మింగేస్తున్న ఘనులు
- నిబంధనలకు పాతర
- చోద్యం చూస్తున్న అధికారులు
- పేలుళ్ళ దాటికి పంట నష్టపోతున్న రైతులు
- శాయంపేట మండలంలోనే పదుల సంఖ్యలో క్రషర్స్

హన్మకొండ- ప్రభాతవార్త ప్రతినిధి:
సహజ వనరుల సంరక్షణతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులతో పాటు అధికారులకు ఉంది. కానీ అందుకు విరుద్ధంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి హన్మకొండ జిల్లాలో విచ్చలవిడిగా అధికారం, ఆర్థిక బలం ఉన్న బడా నేతలకు ప్రభుత్వ భూములను అధికారులు లీజుకు ఇవ్వడంతో హన్మకొండ జిల్లాలో క్రషర్ గ్యాంగ్‌స్టర్స్ యథేచ్ఛగా లీజుపేర తీసుకున్నది గోరంత అయితే కొండంత ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమిస్తున్నారు.



# గిరిజనులకు భారంగా వైద్యం



- పీహెచ్‌సీల్లో ల్యాబ్‌టెక్నిషియన్ల కొరత
- రక్తపరీక్షలు నిర్వహించేది ఏఎన్ఎంలు, నర్సులే

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్
జిల్లాలో 90శాతం గిరిజన ప్రజాప్రతినిధులే. అయినా గిరిజనులకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో వివక్షతనే చూపుతున్నారు. ఇప్పటికీ కొన్ని పిహెచ్‌సిలలో వైద్యాధికారులు లేరు. ఒకటి రెండు చోట్ల అద్దె భవనాలలోనే ఆస్పత్రులు నిర్వహిస్తున్న పరిస్థితి ఉంది. ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండాల్సిన చోట ఒక్కరే ఉంటున్నారు. ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన గిరిజన ప్రజాప్రతినిధులు తమకు సంబంధం లేదనట్లుగానే వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



# పట్టింపులేని ఎక్సైజ్ శాఖ..!

- ఆ శాఖలో అంతా జగన్నాటకాలే..?
- మద్యం మత్తులో చిందులేస్తున్న యువత
- గ్రామాల్లో అర్ధరాత్రి దాటినా మద్యం అమ్మకాలు

శాయంపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:
మండలాల్లో మద్యం మహమ్మారి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తోంది. ఊరూరా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్‌షాపులు ప్రజలను ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయి. పచ్చని సంసారాల్లో మద్యం భూతం చిచ్చుపెడుతోంది. శాయంపేట మండల వ్యాప్తంగా ఉన్న బెల్ట్‌దుకాణాల ద్వారా ఎంతోమంది మద్యానికి బానిసై తమ జీవితాలను మద్యంలోనే ముగిస్తున్నారు.




2లో...

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



16లో...

- వ్యాక్సినేషన్, బూస్టర్ డోస్ త్వరగా పూర్తి చేయాలి
- పంచాయతీలు నేషనల్ అవార్డుకి దరఖాస్తు చేసుకోవాలి
- ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :
ప్రజలు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఐటిడిఏ పీఓ అంకిత్, డిఎఫ్ఓ ప్రదీప్ కుమార్ శెట్టిలతో కలిసి మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, మెడికల్, ఫారెస్ట్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

# రెచ్చిపోతున్న క్రషర్ గ్యాంగ్‌స్టర్స్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ ఆధాయానికి గండి కట్టడమే కాక వందల కోట్ల రూపాయలు అక్రమార్జనకు పాల్పడుతున్న సంఘటనలు హన్మకొండ జిల్లాలోని ఒక శాయంపేట మండలంలోనే ప్రస్తుతం ఆరు క్రషర్ల యజమానులు యదేచ్ఛగా అక్రమ దందాను నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. వ్యాపారం పేరుతో ముందుగా సదరు బడాబాబులు క్రషర్ యజమానుల అవతారం ఎత్తి సహజ సంపద అయిన గుట్ట భూములను లీజు పేరుతో తీసుకొని అట్టి గుట్టల పరిసర ప్రాంతాల భూములను ఆక్రమించుకొని అటు రెవిన్యూ అధికారులకు, ఇటు మైనింగ్ అధికారులకు చేతివాటం ఇస్తూ పై నెంబర్ల పేరుతో బినామీ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసుకొని భూములను ఆక్రమించుకొని భూ దందాకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం నిబంనలకు పాతరేస్తూ నిత్యం భారీ శబ్దాలను చేస్తూ పచ్చని పంటల రైతుల భూములపై కాలుష్యం కావడంతో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్యానికి గురవ్వడమే కాకుండా పంట దిగుబడులను కోల్పోతున్నారు. శాయంపేట మండలంలోని మాందారిపేట పెద్దకొడెపాక శాయంపేట రెవిన్యూ పరిధిలో సుమారు ఏడు క్రషర్ సంస్థలు నడుస్తున్నాయి. అందులో శ్రీ సాయిదత్త స్టోన్ క్రషర్ శ్రీవెంకటేశ్వర, శ్రీబాలాజీ రోబోస్టోన్, అభిరామ్‌స్టోన్ క్రషర్, ఈఎస్ఎస్ స్టోన్ క్రషర్, బాలాజీ, స్టోన్ క్రషర్, సాయిరాం స్టోన్ క్రషర్, శ్రీసాయి స్టోన్ క్రషర్ల యజమాన్యాల వెనుక అధికార పార్టీ పెద్దల అండదండలు ఉంటంతో వీరి దందా యదేచ్ఛగా కొనసాగుతున్నాయని పరిసర ప్రాంత ప్రజల నుండి తీవ్ర స్థాయిలో విమర్శలు వెలువుడుతన్నాయి. పెద్దకొడెపాక రెవిన్యూ గ్రామ పరిధిలోని సాయిదత్త స్టోన్ క్రషర్ 637/బి సర్వే నెంబర్‌లో 37 గుంటల భూమిని లీజుకు తీసుకోగా దాని చుట్టు ప్రభుత్వ గుట్ట స్థలాలను ఐదు నుంచి ఆరు ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ గుట్టభూములు అక్రమించినట్లు విమర్శలు ఉన్నాయి. అదేవిధంగా బాలాజీ రోభోస్టోన్ క్రషర్ యజమాన్యం సర్వేనెంబర్ 637/ఎ/అ/2లో 37 గుంటలు, బాలాజీ రోబోస్టోన్ క్రషర్ ఉండగా వీరి చుట్టు పరిసర ప్రాంతాలలో సుమారు పది ఎకరాల భూములను ఆక్రమించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అదే తరహాలో శ్రీవెంకటేశ్వర, అభిరామ్, ఈఎస్ఎస్, బాలాజీ, సాయిరాం స్టోన్స్ క్రషర్ యజమాన్యాలు సైతం పరిసర ప్రాంతాల భూములను కాజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రషర్స్ బ్లాంబ్ బ్లాస్ భారీ శబ్ధాల మూలంగా క్రషర్స్ చుట్టు ఉన్న రైతులు పంటలు నష్టపోవడమే కాకుండా సమీప గ్రామాల ప్రజలు కలుషిత వాతావరణానికి అనారోగ్య పాలవుతున్నామని దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు భారీ పేలుళ్లను అరికట్టలేక పోతున్నారని పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా అటు రెవిన్యూ అధికారులు, అటు మైనింగ్ అధికారులు క్రషర్ యజమాన్యాల నుండి మామూళ్లు తీసుకుంటూ పరక్షంగా సహకరిస్తున్నారన్నా విమర్శలు మండల వ్యాప్తంగా వెలువడుతున్నాయి. కాగా ఇప్పటికైనా రెవిన్యూ, మైనింగ్ అధికారులు స్పందించాలని గుట్ట పక్కన గల ఆక్రమణఖు గురైన ప్రభుత్వ అసైన్డ్ భూములను రక్షించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని భూ ఆక్రమణ చేస్తున్న సంబందిత క్రషర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని సహజ వనరులను, పర్యావరణాన్ని రక్షించడమే కాకుండా ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడుతున్న యాజమాన్యాలపై జిల్లా కలెక్టర్లు స్పందించి చర్యలు తీసుకోవాలని హన్మకొండ జిల్లా ప్రజలు ప్రభుత్వాన్ని ఉన్నతాధికారులు కోరుతున్నారు.





# గిరిజనులకు భారంగా వైద్యం

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో 17 పిహెచ్‌సిలు ఉన్నాయి. నర్సింహులపేట, పెద్దవంగరలో పిహెచ్‌సిలు లేవు. ఉన్న చోటనేనా సరైన వైద్యం అందుబాటులో లేదో అనే పర్యవేక్షణ కూడా లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు వైద్యులు తమ ఇష్టానుసారంగా విధులకు వస్తున్నారనే ప్రచారం ఉంది. ఏజెన్సీలో 90శాతం గిరిజనులు, ఆపై నిరుపేదలు ప్రయివేట్ వైద్యం చేయించుకోలేని గిరిజనులకు ప్రభుత్వవైద్యపైనే ఆధారపడి ఉన్నారు. ఇప్పటికీ నిరక్షరాస్యుల సంఖ్య అధికంగానే ఉంది. తమకు వచ్చిన రోగంపై కూడా సరైన అవగాహన ఉండదు. తప్పనిసరిఅయితేనే వైద్యంకోసం వస్తారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఈ వర్షాకాలం సీజన్‌లో అంటే జూన్‌నుండి ఇప్పటివరకు ప్రతి పిహెచ్‌సి పరిదిలోని గ్రామాలలో ఎన్నిసార్లు మెడికల్ క్యాంపులు నిర్వహించారు. అయితే ఏజెన్సీలో ప్రతిపిహెచ్‌సి పరిదిలో ఉన్న గ్రామాలు కొన్ని20నుండి 30కిలోమీటర్ల దూరంలో కూడా ఉన్నాయి. గిరిజనుల అబివృద్ధికోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నామని చెబుతున్నప్పటికి అచరణలో అందుకు బిన్నంగానే కనబడుతుంది. ప్రతి ప్రాదమిక ఆరోగ్యకేంద్రంలో (పిహెచ్‌సిలో) తప్పనిసరిగా ల్యాబ్‌టెక్నిషిన్ ఉండాలి ప్రదానంగా ఏజెన్సీ పరిదిలో ఉన్న పిహెచ్‌సిలలో తప్పసరిగా ఉండాలి ఎందుకంటే నిరక్షరాస్యులు అపై సుదూర గ్రామాలనుండి తమ పనులనువదులకుని వచ్చెగిరిజనులకు వైద్యపరిక్షలు చేసి రోగనిర్ధాణ అయిన వెంటనే మందులు రాసిఇస్తే సాయంత్రంవరకు ఇంటికిపోయేఅవకాశం ఉంటుంది, ఎందుకంటే ఈవర్షాకాలం సీజన్‌లో ప్రదానంగా ఏజెన్సీలో వచ్చేవ్యాదులు మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యూ, దోమల స్వైర్యవిహారం, కలుషిత నీరు, ఈకీటకజనితవ్యాదులు సోకినవారికి సంబందించి రక్తపూతలు ఏరోజుకారోజు పరిక్షలు నిర్వహించి ఎంతమందిరోగగ్రస్తులను గుర్తించి వైద్యం అందిస్తే త్వరగా కోలుకుంటారు . రోగనిర్ధాణచేసిది ప్రదానంగా ల్యాబ్ టెక్నిషిన్ పరిక్షలు చేస్తేనే తెలుస్తుంది అలాంటి కీలక భూమిక పోషించే ట్యాబ్ టెక్నిషియన్స్ జిల్లాలోని ఏ ప్రాథమిక వైద్యకేంద్రంలో భూతద్దంపెట్టి వెతికినా కనపడరు. ట్యాబ్‌టెక్నియన్ పాత్రను కొన్నిచోట్ల ఎఎన్‌యంలు, హెల్త్‌అసిసెంట్లు, నర్సులు బ్లెడ్ షాంపిల్స్‌ను తీసుకుని జిల్లాకేంద్రానికి పంపితే 48గంటలతర్వాత రోగం సోకినవారికి మెజేజ్‌పంపుతారు . అయితే బయ్యారం, గందంపెల్లి పిహెచ్‌సి వచ్చె గ్రామాలు పంపిపంపులనుండి బయ్యారం రావాలిఅంటే 100రూపాయల చారీలవుతాయి, అదేవిదంగా గందంపల్లికి మిర్యాలపెంట నుండి రావాలంటే 150రూపాయలు. రెండుసార్లకు అంటే చార్జీలు డబుల్‌అవుతాయి. అసలే పేదలు వచ్చిన వాళ్లకు వెంటనే వైద్యపరిక్షలు చేసి రోగనిర్ధారణ అయినవెంటనే మందులు ఇస్తే ఇంటికిపోతారు. ఒకవేళ్లరోగం పెద్దది అయితే జిల్లాకేంద్రంకు తరలించవచ్చుకాని ఒకరోజు వైద్యం చూపించుకోవడం కోసం మరోరోజు నిర్ధారణఅయిన రోగానికి మందులకోసం రావాల్సినపరిస్థితి ఉంది దీనికితోడు మెసేజి విదానం కూడా సరైందికాదు ఎందుకంటే నిక్షరాస్యులు ఎవ్వరిదో నెంబరుఇస్తేవాళ్లు చెప్పకతే ఇక అంతే సంగతులు రెండుసార్లు రావాలిఅంటే మోయలేని చార్జీజలు అపై పనికి కూడా పోలేని పరిస్తితి ఇన్ని విదాలుగా ఇబ్బందులు ఏర్పడటానికి ప్రభుత్వ విదానమే ప్రదానకారణం. ప్రతి పిహెచ్‌సి లో తప్పనిసరిగా ల్యాబ్ టెక్నిషియన్లు ఉండాలనే నియమాన్ని పాటించడంలేదు. ఎక్కడో ఒక చోట ఉన్న ల్యాబ్ టెక్నిషన్లు అక్కడ ఉంచకుండా డిప్యూటేషన్‌పై జిల్లాకేంద్రంలోని తెలంగాణ డయాగ్నిష్టిక్ హబ్‌కు తరలించడంతో అకొద్దిపాటి వైద్యానికి కూడా గిరిజనులు దూరమయ్యారు. జిల్లాలోని కొన్నిమండలాలో కొన్నిరకాలవ్యాదులు వస్తుంటాయి అట్లనే ఏజెన్సీలోకూడా కొన్నిరకాలజబ్బులు రావడంజరుతున్నది. గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాలలో వైద్యం వందశాతం అమలుజరగాల్సి ఉండగా ఎందుకో ఇంత నిర్లక్ష్యం అర్ధంకావడంలేదనేది గిరిజనులే అరోపిస్తున్నారు. బయ్యారం, గందంపల్లి, తొర్రూర్, గంగారం, కోమట్లగూడెం, ఇనుగుర్తి, డోర్నకల్ పిహెచ్‌సిలలో ఉన్న7గురు ల్యాబ్‌టెక్నిషియన్లను గంపగుత్తగా డిప్యూటేషన్‌పైజిల్లాకేంద్రంకు తరలించడంతో ఇకజిల్లాలలోని ఏ పిహెచ్‌సిలలో కూడా ల్యాబ్ టెక్నిషియన్లు లేకుండా ఉన్నాం అందరూ గిరిజనప్రజాత్రినిదులే ఉన్నందునప్రత్యేకించి గిరిజన ప్రాంతాలలో ఉన్న పిహెచ్‌సిలపరిదిలో వైద్యాదికారులు సిబ్బందితో ల్యాబ్‌టెక్నిషిన్లను నియమించి ప్రదానంగా ఏజెన్సీలోకి గిరినులకు 24గంటలు వైద్యంఅందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

# పట్టింపులేని ఎక్సైజ్ శాఖ..!

(మొదటి పేజీ తరువాయి..)

శాయంపేట మండలంలో మొత్తం 24గ్రామాలున్నాయి. వీటిలోనాలుగు మేయర్ గ్రామపంచాయతీలలో సుమారు పది నుంచి ముప్పై వరకు బెల్ట్‌షాపులు ఉన్నాయి. మిగతా గ్రామాల్లోని ఒక్కో గ్రామానికి సుమారుగా ఐదునుంచి ఇరవై వరకు బెల్ట్‌షాపులు పుట్టుకొస్తున్నాయి. పొద్దంతా కూలీ పనిచేసిన పేదలు సాయంత్రం అయ్యేసరికి బెల్ట్‌షాప్‌కు వెళ్లకుండా ఇంటికి వెళ్లే పరిస్థితి దాదాపు కనపడదు. సంపాదించిన సొమ్మంతా బెల్ట్‌షాపులకు ఖర్చుచేస్తుండడంతో కుటుంబాల్లో గొడవలు మొదలై నేరాలకు కారణమవుతున్నాయి. మద్యానికి బానిసలైన వ్యక్తుల కుటుంబాలు పస్తులుండే పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా గ్రామాల్లోని బెల్ట్‌షాపుల యజమానుల మధ్య నెలకొన్నపోటీ దృష్ట్యా ఉద్దెరని ప్రోత్సహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెక్కాడితే గానీ డొక్కాడని పేదల బతుకులు అల్లాడిపోతున్నాయి. ఉద్దెర కారణంగా అప్పులు పెరిగిపోయి ఉన్న భూములు అమ్ముకోవడం, అప్పుల బాధకు ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమవుతున్నారు.

**- క్వాటర్‌పై అధికంగా వసూలు..:**

మండలంలోని గ్రామాల్లో వెలుస్తొన్న బెల్ట్‌షాపుల్లో ఒక్కో గ్రామంలో ఒక్కో విధంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. ఒక్కో క్వాటర్‌పై రూ.30నుంచి 40వరకు అధికంగా, బీర్‌పై రూ.30 అధికంగా వసూలు చేస్తున్నారు.

**- సీసా వేరు.. మందు వేరు..:**

శాయంపేట పరిధిలో 24గ్రామాలలో కొన్ని గ్రామాల్లోకల్తీ మద్యం అమ్మకం జరుగుతున్నట్లు సమాచారం. మద్యంసీసా లేబుల్ ఒకటి ఉండగా అందులో మద్యం మాత్రం వేరే ఉంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిష్ణాతులైన వ్యక్తుల ద్వారా మద్యంసీసా మూతలు తీసి స్పిరిట్, తక్కువ ధర ఉన్న మద్యం అందులోకి పోస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదంతా కొందరు బెల్ట్‌షాపు యజమానుల ఆధ్వర్యంలోనే జరుగుతున్నట్లు ప్రచారం.

**- పట్టింపులేని ఎక్సైజ్ అధికారులు..:**

మండలంలో బెల్ట్‌షాపుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. బెల్ట్‌షాపుల ఆగడాలను అరికట్టాల్సిన ఎక్సైజ్, పోలీస్‌శాఖ అంచనా మేరకు పనిచేయట్లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో ఎన్ని బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారన్న పూర్తి సమాచారం ఎక్సైజ్ అధికారుల వద్ద ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మామూళ్లు భారీగా అందుతుండడం వల్లే ఉదాసీనత చూపెడుతున్నారని మండలంలో బాహాటంగానే విమర్శలుగుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పుట్టగొడుగుల్లా వెలుస్తొన్న బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**- బెల్ట్‌షాపులకు పర్మీషన్ ఉండదు..: పరకాల ఎక్సైజ్ సీఐ జగన్నాథరావు**

మేము అధికారికంగాఎవరికి బెల్టుషాపులు పర్మిషన్ ఉండవు. ఎక్కడైతే మాకు బెల్టుషాపుల నిర్వహణ జరుగుతుందని తెలిస్తే వారిపై చర్య తీసుకుని కేసులు పెడుతున్నాము. మా దృష్టికి వస్తే తప్పక బెల్టుషాపు యజమానులపై చర్యలు తీసుకుంటాం.

**- బెల్టుషాపుల అనుమతులను రద్దుచేయాలి..: తుడుం మహేష్ (కాంగ్రెస్‌పార్టీ జిల్లాకార్యదర్శి ఎస్సీ డిపార్ట్‌మెంట్‌హన్మకొండ)**



మండలంలోని గ్రామాల్లో ఇబ్బడిముబ్బడిగా బెల్టుషాపులు ఏర్పాటు చేయడంవల్ల సామాన్యుల జేబులకు చిల్లులు పడడమే కాకుండా కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడం వలన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల కమీషన్లకు కక్కుర్తిపడి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్ల వైన్స్‌షాప్ యాజమాన్యం విచ్చలవిడిగా బెల్టుషాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. కల్తీ మద్యం తాగి మండలంలోని రైతులు కూలీలు యువకులు అనారోగ్యం బారిన పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాపు యాజమాన్యం వ్యవహరించడం వల్ల గ్రామీణప్రాంతాల్లో బెల్ట్‌షాపు నిర్వాహకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండాపోయింది.

# వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగాలి

**అధికారులతో మంత్రి ఎర్రబెల్లి సమీక్ష**

**వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగాలన్నారు.**

**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:**

వరంగల్ మహానగరంలో జరగనున్న వినాయక నిమజ్జనాలు, ఈ నెల 16,17,18 తేదీల్లో జరగనున్న తెలంగాణ జాతీయ సమైక్యత ఉన్నత స్థాయి సమావేశం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్వహించారు. హనుమకొండ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ వినాయక విగ్రహ నిమజ్జనాలు అత్యంత ప్రశాంతంగా జరిగేట్లు చూడండి. అవాంఛనీయ సంఘటనలేమి జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టండి. వినాయక మండల బాధ్యులకు ముందుగానే తగు సూచనలు చేయ ండి. ప్రజలకు పూర్తి అవగాహన కల్పించండి. దారి మళ్లింపులు, నిమజ్జన ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ప్రజలు పాటించాల్సిన ట్రాఫిక్ నిబందనలపై ముందే చెప్పండి. వరంగల్ ప్రశాంతతకు మారుపేరు, ఆపేరు నిలబెట్టండి. అలాగే ఈ నెల 16,17,18 తేదీలలో నిర్వహించే తెలంగాణ సమైక్యత వజ్రోత్సవాల కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయండి. సీఎం కేసీఆర్ ఆదేశానుసారం తెలంగాణ సమైక్యత వజ్రోత్సవాల కార్యక్రమాలు ఘనంగా జరగాలి. పకడ్బంది ప్రణాళిక బద్ధంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలి. జిలా ్లల కలెక్టర్లు సిపి ఇతర ఉన్నతాధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాలు సజావుగా జరగాలి. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, వరంగల్ మహానగరం మేజర్ గుండు సుధారాణి, కాకాతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సుందర్ రాజ్, వరంగల్ హన్మకొండ జిల్లాల కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, గోపి, కూడా వైస్ చైర్మన్ వరంగల్ కమిషనర్ ప్రావీణ్య, సిపి తరుణ్ జోషి, ఆయా శాఖల అధికారులు

# కేటికే 8వ గనిలో మిస్ ఫైర్

### -ముగ్గురు కార్మికులకు గాయాలు
### -చికిత్స కోసం హైదరాబాద్ తరలింపు





*భూపాలపల్లి, సెప్టెంబర్08, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి సింగరేణి కాకతీయ లాంగ్‌వాల్ ప్రాజెక్టు (కేటికే 8) గనిలో గురువారం ఉదయం జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గనిలోని 3 సీం 21 లెవల్ సౌత్ 25 రేస్‌లో గురువారం ఫ్రీషిఫ్ట్‌లో కోల్‌బ్లాస్టింగ్ చేసేందుకు చేపట్టడానికి ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో బ్లాస్టింగ్‌కు ఏర్పాటు చేసిన డిటోనేటర్ పేలకపోవటంతో పరిశీలన చేసేందుకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు అట్టి డిటోనేటర్ పేలి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎర్రవెల్లి శ్రీనివాస్, సిహెచ్ రామక్రిష్ణ, బండి రాజశేఖర్, భూక్య గాంగ్య ప్రమాదంకు గురి అయ్యారు. గాయపడిన వారిని హుటాహుటిన మంజూర్‌నగర్ సింగరేణి ఆసుపత్రిలో ప్రాదమిక చికిత్స జరిపిన అనంతరం తీవ్రంగా గాయపడిన ముగ్గురిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. కాగా ప్రమాద సంఘటన తెలుసుకున్న ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు హుటాహుటిన గనికి వెళ్లి ప్రమాదం జరిగిన విషయంను స్థానిక అధికారుల నుండి వివరాలను తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన పరిస్థితిపై సమీక్ష జరిపి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. ఇదిలా ఉండగా ఏర్పాటు చేసిన డిటోనేటర్ పేలకపోగా పరిశీలన సమయంలో అదే డిటోనేటర్ పేలటం కార్మికులు గాయపడటం భూపాలపల్లి ఏరియాలో చర్చకు దారితీసింది. ఇదిలా ఉండగా గాయపడిన కార్మికులను సంఘటనా స్థలం నుండి ఆసుపత్రికి తరలించుటకు జాప్యం జరగటం పట్ల ఆ గని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్వరాజుపల్లి గ్రామంలోని కేటికే 8వ గనిలో ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు గనికి చేరుకొని ప్రమాదం జరిగిన వివరాలను సింగరేణి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించి భరోసా కల్పించారు. అదే విధంగా ఏఐటియుసి కేంద్ర కమిటీ డిప్యూటి జనరల్ సెక్రటరి కొరిమి రాజ్‌కుమార్, బ్రాంచీ సహాయ కార్యదర్శి విజేందర్, ఫిట్ సెక్రటరి శంకర్‌లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించారు. కాగా భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గనిలో ప్రమాదం సంభవించి ముగ్గురు కార్మికులు గాయపడిన విషయం తెలుసుకున్న మైనింగ్ శాఖకు చెందిన డిడిఎంఎస్ వెంకన్న గురువారం ప్రమాదం జరిగిన సంఘటన స్థలంను పరిశీలన చేసి విచారణ జరుపుతున్నారు. డిడిఎంఎస్ వెంట ఏరియా సేఫ్టీ ఆఫీసర్ బచ్చ రవీందర్, ఏజంట్ రాజశేఖం ఉన్నారు.

## నడికూడలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండలం కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలో టీఆర్ఎస్ సమన్వయ కమిటి ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఇందులో మండలంలోని వివిద గ్రామాల సర్పంచ్‌లు మండల ప్రజాప్రతినిదులు ఎంపిటిసీలు టీఆర్ఎస్ నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు వివిద శాఖల అధికారులు మహిళా సంఘాలు పాల్గొని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అందరి ఆధరాబిమానాలు ఇలానే ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి,ప్రధానకార్యదర్శి గణపతి రెడ్డి మరియు కమిటి సభ్యులు ఎంపిపి మచ్చ అనసూర్య,జెడ్పీటిసీ సుమలత కమిటి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్బంగా వృద్దులకు దుప్పట్లు పంపిణీ

*నడికూడ,ప్రభాతవార్త:*



పరకాల ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి జన్మదినం సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రామక్రిష్ణాపూర్ సర్పంచ్ పెండ్లి రాజు వారి తండ్రి రాజయ్య జ్ఞాపకార్ధం నిరుపేద వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా సర్పంచ్ పెండ్లి రాజుకు ఎమ్మెల్యే అబినందనలు తెలియజేశారు.

## పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి

### -మల్లారంలో ఘనంగా పోషాకాహార మాసోత్సవం

*మల్హార్‌రావు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*

పోషకాహారం తీసుకొని బాలింతలు, పిల్లలు, గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పోషణ మాసోత్సవాల నేపథ్యంలో మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. స్థానికంగా దొరికే ఆకుకూరలు, పాలు, జొన్నలు, రాగులు లాంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని దీంతో రక్తహీనతను తగ్గి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, కిషోర బాలికలు, వార్డు సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రజకుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### -జిల్లా కన్వీనర్ కంచర్ల కుమారస్వామి

*ఎల్కతుర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రజకుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు కంచర్ల కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రజక సంఘం జిల్లా కన్వీనర్ కంచర్ల కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గోపాల్‌పూర్ రజక కమ్యూనిటీ హాల్‌లో కంచర్ల సుభాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ సదస్సుకు అమరవీరుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ రజకులు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. 2018లో ఎన్నికల సందర్భంగా సొసైటీలో సభ్యులకు రుణాలు ఇస్తామని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే కేవలం 5000 మందికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. చేతి వృత్తిదారుల సమన్వ కమిటి జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ 2000 సంవత్సరంలో కమిటీ జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆగస్టు 28న ఆనాటి టిడిపి ప్రభుత్వం కాల్పుల్లో ఆనాటి రజక వృత్తిదార సంఘం రాష్ట్ర కన్వీనర్ సత్తెనపల్లి రామకృష్ణ నాటి రాక్షస ప్రభుత్వం జరిపిన కాల్పులు తూటాలు తగిలి మరణించిన విషయాన్ని గుర్తుచేసినారు. రజకులు పాల్గొంటారని ఈ మహాసభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి రజకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్, రాజు సుదర్శన్లతో పాటు పున్నం రవి రాజయ్య అంచనగిరి వెంకటరమణ నాగరాజు రవి కంచర్ల అనిల్, రాజయ్య తిరుపతి అశోక్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## మతిస్థిమితం సరిగా లేక యువకుడు ఆత్మహత్య

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*

మతిస్థిమితం సరిగా లేక యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. స్థానిక ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. స్థానిక ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి తండాకు చెందిన ధరాతవ్ కిషన్‌కు ఇద్దరుకుమారులు చిన్న కొడుకు అయిన ధరావత్ రాజు (25) తల్లితో గొడవపడి మతిస్థిమితం కోల్పోయి గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా ముల్కనూర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరళించి అనంతరం మెరుగైన చికిత్స కోసం హన్మకొండ ప్రైవేట్ ఆస్పత్రికి తరళించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతుడి తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కేటికే 8వ గనిలో ప్రమాదం

### -ముగ్గురు కార్మికులకు గాయాలు

*భూపాలపల్లి, సెప్టెంబర్08, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి సింగరేణి కాకతీయ లాంగ్‌వాల్ ప్రాజెక్టు (కేటికే 8) గనిలో గురువారం ఉదయం జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గనిలోని 3 సీం 21 లెవల్ సౌత్ 25 రేస్‌లో ఎల్‌హెచ్‌డి వద్ద కోల్‌కట్టింగ్ చేస్తున్న క్రమంలో మిస్ ఫైర్ జరిగిన సంఘటనలో సిహెచ్ రామక్రిష్ణ, రాజశేఖర్‌లతో పాటు శ్రీనివాస్‌లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ముగ్గురు కార్మికులను హుటాహుటిన మంజూర్‌నగర్ సింగరేణి ఆసుపత్రిలో ప్రాదమిక చికిత్స జరిపిన అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. కాగా ప్రమాద సంఘటన పట్ల ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు స్పందిస్తూ గనిలో జరిగిన సంఘటన విషయంలో విచారణ జరుగుతుందని అన్నారు. గని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న మైనింగ్ శాఖకు చెందిన డిడిఎంఎస్ వెంకన్న గురువారం ప్రమాదం జరిగిన సంఘటన స్థలంను పరిశీలన చేసి విచారణ జరుపుతున్నారు.

## ఇసుక లారీ పట్టివేత

*కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*

మండలంలోని విలాసాగర్ గ్రామ శివారు నుండి అక్రమంగా లారీ ద్వారా ఇసుకను తరలిస్తున్న గురువారం తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం మేరకు రైడ్ చేసి పట్టుకున్నట్లు కాటారం ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. లారీ డ్రైవర్ వాంగ్మూలం ప్రకారం ఇసుక లారీ హైదరాబాద్‌కు చెందిన మానంపాటి శ్రీనివాస్‌కు చెందినదని, అట్టి లారీని గంగారంకు చెందిన బండం కార్తీక్ అనే వ్యక్తి విలాసాగర్‌లోని కందికొండ రాజయ్య అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను లారీలో శ్రీధర్ అనే జేసిబి డ్రైవర్ సహాయంతో నింపి అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. కాగా లారీ డ్రైవర్ పట్టుబడగా మిగతా వారు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పరారీలో ఉన్నవారిని త్వరలోనే పట్టుకుంటామని వెల్లడించారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమం

*ఖిలావరంగల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*

శంభునిపేట గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 37వ డివిజన్ గిరిప్రసాద్ నగర్‌లో గురువారం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన, పూజా కార్యక్రమానికి స్థానిక కార్పోరేటర్ బోగి సువర్ణ సురేష్, మిల్స్‌కాలనీ సీఐ ఎం. శ్రీనివాస్, అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు కార్పోరేటర్‌ను సీఐలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి సందర్భంగా పేద ప్రజలకు ఒక పూట అన్నదానం చేసి వారికి ఆకలి తీర్చడం మంచి కార్యక్రమన్నారు. ఈ కార్యక్రమంలో కాలని అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎండీ ఉల్ఫత్, డివిజన్ యూత్ అధ్యక్షుడు నలిగంటి అశోక్ స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లిలో పోషకాహార వారోత్సవం

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*

భీమదేవరపల్లిలో పోషకాహార వారోత్సవం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. గురువారం పోషకాహార వారోత్సవ కార్యక్రమానికి సీడీపీఓ స్వరూప ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలలో సమతుల్యంగా తీసుకోవాలని తల్లులకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ రమా ఆంజనేయులు అంగన్వాడీ టీచర్స్ జీనత్ బేగం డి. అరుణ ఏఎన్ఎం స్వరూప, సునిత ఆశా కార్యకర్తలు అంగన్వాడీ పిల్లల తల్లులు పాల్గొన్నారు.




# నిమజ్జనానికి వేళాయే..

-వినాయక విగ్రహాలు నిమజ్జనానికి సర్వం సిద్ధం
-నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి
-శోభయాత్రకు పోలీసుల భారీ భద్రత
- ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర నిర్వహించాలి
- మద్యం తాగి నిమజ్జన వాహనాలు నడపొద్దు
-ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ వెంకటలక్ష్మి



పరకాల సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. నేడు గంగమ్మ చెంతకు గణనాథుడు మండపాల నిర్వాహకులు తరలించనున్నారు. ఘనమైన పూజలందుకున్న విఘ్నేషులను నిమజ్జనం చేయడానికి తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. అధికార యంత్రాంగం ఆయా చెరువులు, వాగుల వద్ద లైటన్లను క్రేన్లను సిద్ధం చేసింది. పలు రూట్లలో ట్రాఫిక్‌ను మళ్ళించనుంది. ఎలాంటి అవాచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పెద్ద ఎత్తున పోలీసులు భలగాలను రంగంలోకి దింపింది. గురువారం డీసీపీ వెంకటలక్ష్మి ఏసీపీ జూపల్లి శివరామయ్య మున్సిపల్ చైర్మన్, కమీషనర్ తదితరులు చలివాగు నిమజ్జనం చేయనున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. డివిజన్ అంతటా వినాయక నిమజ్జనానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని డీసీపీ వెంకటలక్ష్మి తెలిపారు. గురువారం ఏసీపీ, మున్సిపల్ చైర్మన్, కమీషనర్ గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ శుక్రవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి చలివాగుకు తీసుకొని వచ్చే వినాయకుల విగ్రహాలకు సంబంధించి ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అందుకు అనుగుణంగా పనులు కూడా పూర్తి అవుతున్నాయని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే బారికేడ్లు, లైటింగ్ క్రేన్‌ల ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. నిమజ్జనానికి విగ్రహాలతో వచ్చినవారు వాటిని ఇబ్బందులు లేకుండా ప్రమాదాలు జరగకుండా నిమజ్జనం చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. గజ ఈత గాళ్లను నియమించామని, క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎక్కడ ఇబ్బంది అయినా అధికారుల దృష్టికి తీసుకురావాలని, పోలీసు అధికారుల సూచనలు ఎప్పటికప్పుడు పాటించాలని కోరారు. ఏసీపీ జూపల్లి శివరామయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నేడు వినాయక విగ్రహాల నిమజ్జనం చలివాగులో నిర్వహించడానికి పోలీసు యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం లాగానే బందోబస్తు చేస్తామని ప్రతి ఒక్కరు సహకరిస్తే గణేష్ నిమజ్జనం విజయవంతంగా పూర్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ పుల్యాల కిషన్, ఎస్ఐ ప్రశాంత్‌బాబు, తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ శేషు, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, ఒంటేరు సారయ్య, పసుల లావణ్య రమేష్, శనిగరం రజినీ నవీన్, మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్, చందుపట్ల సుజాత సాయి, తిరుపతిరెడ్డి, ఏకు రాజు, కోఆప్షన్ సభ్యులు ఫాతిమా, హమీద్, పట్టణ ప్రచార కార్యదర్శి బొచ్చు జెమిని బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి
-సిడిపివో మధిరమ

ఐనవోలు,ప్రభాతవార్త

మహిళలు పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సిడిపివో మధిరమ అన్నారు.గురువార మండల కేంద్రంలోని రైతు వేదికలో పోషణమాహోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా గర్భవతులు,బాలింతకు,పిల్లల తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపివో మధిరమ,స్థానిక సర్పంచ్ జన్ను కుమారసా ్వమిలు హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్లగర్భిణులు,రక్తహీనత బారిన పడుతున్నారన్నారు. తద్వారా ప్రసవ సమయంలో సమస్యలు రావడం పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా లేకపోవడంతో పాటు సరైన ఎదుగుదల లేకపోవడం వంటి రుగ్మతలకు దారి తీస్తుందన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల నుండి అందిస్తున్న పాలు,గుడ్లు,పోషకాలతో కూడిన భోజనాన్ని తీసుకోవాలన్నారు.బరువు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తల్లులకు సూచించారు.అనంతరం పోషణ మేళ,పోషకాహార ప్రదర్శన నిర్వహించారు.ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసనలు చేశారు. తల్లులకు పోషకాహార రక్షలు కట్టి పోషణ ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ రజిత,సృజన, అరుణ ,జ్యోతి, సమత, సిబ్బంది, పోషణఅభియాన్ డాక్టర్ సుమలత, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయండి : మేయర్

పోచమ్మమైదానం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

గ్రేటర్ మహానగరంలో గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం మేయర్ గుండు సుధారాణి అధికారులతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని పలు డివిజన్లలోని చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి వచ్చు గణనాథులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శానిటేషన్, తగినంత లైటింగ్, అప్రోచ్ రోడ్ల మరమ్మతులు మంచినీటి సౌకర్యాలు, ముఖ్యంగా భారీ క్రేన్‌ల ఏర్పాట్లు నేటి సాయంత్రం నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మేయర్ కార్పొరేటర్, భక్తులతోకలిసి చెరువుల్లో వినాయకున్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, మరుపల్ల రవి, బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఇంచార్జ్ ఈఈలు రవికుమార్, సంజయ్, డీఈ సంతోష్ బాబు, ఏఈలు హబీబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు కల్పించాలి

కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ఇటవలీ కాలంలో నిర్వహించిన ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రిజర్వేషన్‌లు కల్పించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలెం రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు కిషోర్, స్మరన్, కేవీపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్‌లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గత నెలలో నిర్వహించిన ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ టెస్ట్‌లో రిజర్వేషన్‌లు కల్పించకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఓసీ అభ్యర్థులకు 60మార్కుల కటాఫ్ పెట్టిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. గతంలో 2018, 2016లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఓసీలకు 80మార్కులు, బీసీలకు 70మార్కులు, ఎస్టీ, ఎస్సీలకు 60మార్కుల కటాఫ్ పెట్టారని అన్నారు. పోలీసు రిక్రూట్‌మెంట్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, లేని పక్షంలో అభ్యుదయ వాదులను ప్రగతిశీల వివిధ ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. అన్యాయానికి గురైన అభ్యర్థులు అధైర్యపడొద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని శాంతియుతంగా రాజ్యాంగబద్ధంగా పోరాటాలు చేసి హక్కులను రక్షించుకుందామని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు

పరకాల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం టిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కళావతి పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం వారికి కావసిన శక్తి సామార్థ్యాలు ప్రసాధించాలని రాబోయే భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు.

అనాధ పాఠశాలలో...

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణ మహిళా నాయకురాలు గూడెల్లి రజిత దంపతులు ఆధ్వర్యంలో పట్టణంలోని సీఎస్ఐ అనాథ పాఠశాలలో అనాథ పిల్లలతో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పిల్లలకు పండ్లను పంపిణి చేసి వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. అనాథ పిల్లల కోసం ఎల్లప్పుడు సహాయ సౌకర్యాలతో ఉంటానని చెప్పారు. ఉన్నత చదువులు చదివి అందరికి ఆదర్శం కావాలి అని తెలిపారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ ప్రజల



కోసం ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసే వ్యక్తి అని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో భవిష్యత్‌లో ఉన్నత పదువులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్, సింగిల్ విండో చైర్మన్ నల్లెల లింగమూర్తి, టిఆరెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బుస్సు భద్రయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పసుల అన్నస్వామి, కుంకుమేశ్వ ఆలయ డైరెక్టర్ బొచ్చు వెంకటేష్, 10వ వార్డు అధ్యక్షులు చెరుకు సుధాకర్, బొచ్చు సుమన్, నాయకులు గూడెల్లి రాజా రమేష్, మారెపెల్లి రవీందర్, బ్బు చిన్న భద్రయ్య, చెరుకు సురేష్, సోషల్ మీడియా 10వ వార్డు కోఆర్డినేటర్, చెరుకు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

పరకాల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు, అభిమానులు అనుచరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపే ప్రయత్నాలను వివిధ రూపాలలో తెలిపారు. పరకాల పట్టణంలోని నలు దిక్కులా ఎటు చూసినా శుభాకాంక్షలు వెల్లువతో కూడిన ఫ్లెక్సీల ఏర్పాటు, సోషల్ మీడియాలో ఆడియో, వీడియోలతో కూడిన సందేశాల సమాచారంతో కూడిన అభినందనలు వెల్లువెత్తాయి. ధర్మారెడ్డి జన్మదిన కానుకగా పలువురు వీడియోలను చిత్రీకరించి ఆడియోను జత పరిచి పాటలతో కూడిన అభివృద్ధి పదాల సందేశాత్మక సమాచారం కూడా ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నలిచింది. వివిధ మతాలు, వర్గాలకు చెందిన వారు దేవాలయాలు, మందిరాలు, మసీదులు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి తమ నేత నిండు నూరేళ్ల సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం భగవంతుడు కలిగించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు చోట్ల అన్నదానాలు చేయడంతో పాటు అర్ధరాత్రి నుంచి కేక్ కటింగ్‌లు చేసి తమ నాయకుడికి శుభాకాంక్షల వెల్లువతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# ఈ నెల 10న జరిగే సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

## సిపిఎం(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ రాక

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



ఈ నెల 10న నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఎం నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం(ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు సారాంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి మాట్లాడుతూ నాడు తెలంగాణలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టులది అత్యంత కీలకమైన పాత్ర అని తెలిపారు. తెలంగాణ అంటేనే కమ్యూ నిస్టులు, కమ్యూనిస్టులు అంటేనే తెలంగాణ అని కొనియాడారు. ఆ పోరాట హిందూ, ముస్లిం పోరాటం కాదని, నాడు భూమి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందని అన్నారు. ఈ పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టు అమరులయ్యారని గుర్తు చేశారు. నేడు విద్రోహ దినం పేరుతో హడావిడి ఈ రోజు చేస్తున్నారు. ఆ రోజు ఎక్కడున్నారని ఆయన మండి పడ్డారు. చరిత్రను వక్రీకరి ంచి మతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్నారని ఆయన మండిపడ్డారు. పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుతున్నామని అందులో భాగంగా ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాదె ప్రభాకర్ రెడ్డి, మంద సంపత్, ధరవాత్ భానునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

ఐనవోలు,ప్రభాతవార్త



కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి ఇటీవల ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో ఉడుతగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేరగా మళ్లీ తిరిగి సొంత గూటికిచేరినట్లు కాంగ్రెస్ పార్టీ ఐనవోలు మండల యూత్ అధ్యక్షులు సమ్మెట మహేందర్, జిల్లా యూత్ కార్యదర్శి బొమ్మినేని రాకేష్‌రెడ్డిలు గురువారం తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ స్వగృహంలో ఆయన సమక్షంలో బరిగెల కుమారస్వామి, బరిగెల రమేష్‌తో పాటు మరొకరు చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టబోయిన రాజు, కార్యకర్తలు బీమ్‌రెడ్డి, రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ చిరంజీవి, యూత్ జనరల్ సెక్రటరీ కొత్తూరి సునిల్, రహీమ్, సా ంబయ్య, భాస్కర్, దామోదర్‌రెడ్డి, రాజుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

ఐనవోలు,ప్రభాతవార్త




మండలంలోని ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో వర్ధన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ జెర్సీ రాజారెడ్డి విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరత్నకుమార్, ఎస్ఎంసి చైర్మన్ పొన్నాల రాజులు రాజారెడ్డిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిఓకు ఘన స్వాగతం

కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

మహాముత్తారం మండలం నుండి కాటారం మండల పంచాయతీ అధికారిగా బదిలీపై వచ్చిన ఆర్. ఉపేంద్రయ్యను గురువారం మండల పంచాయతీ కార్యదర్శులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కాగా కాటారం మండలం నుండి యంపిఓ మల్లిఖార్జున్ రెడ్డి మహాముత్తారం మండలానికి బదిలీ అయిన విషయం విధితమే. ఈనేపథ్యంలో మహాముత్తారం మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తించిన ఆర్. ఉపేంద్రయ్య కాటారంకు రావడంతో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మర్యాద పూర్వకంగా కలుసుకొని స్వాగతించారు. యంపిఓను కలిసిన వారిలో పంచాయతీ కార్యదర్శులు షగీర్ ఖాన్, బీరెల్లి కరుణాకర్, శేఖర్, వేణు, రజిత, రాజశేఖర్ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో వారివెంట యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ఉన్నారు.

## చిర్రరాజు గౌడ్ జన్మదిన వేడుకలు

నయీమ్ నగర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



బీసీ విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో కేయూ సెకండ్ గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుడు చిర్ర రాజుగౌడ్ జన్మదిన వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిర్ర రాజుగౌడ్ మాట్లాడుతూ యువత రాజకీయాలలోకి రావాలని బహుజన రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలని, కులవివక్ష లేకుండా అంతా ఒక్కతాటిపైకి వచ్చి రాజ్యాధికారం సాధించే దిశగా ముందుకు నడవాలని పూలే, అంబేద్కర్, సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ ఆశయాలను ముందుకు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్క రవిగౌడ్, గిరికత్తుల సాయిబాబా, కునూరు రాకేష్, బొమ్మగాని వెంకటేశ్, చిర్ర రాజేష్, రమేష్, లాలూప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది

మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



రాహూల్ గాంధీ చేపట్టిన జోడో పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో పాదయాత్రకు మద్ధతుగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఆరేపల్లి వరకు సంఘీభావ పాదయాత్ర చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ..బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తరిమి కొట్టేందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన స్వాతంత్ర్య సంగ్రామాన్ని తలపించేలా దేశాన్ని పట్టిపీడిస్తున్న బిజేపి, ఆనుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకే ఏఐసీసీ నేత రాహూల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని అన్నారు. ఈపాదయాత్రలో బ్లాక్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్, టిపిసిసి సభ్యులు దబ్బెట రమేష్, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ పోలినేని లింగారావు, మాజీ సర్పంచ్ మండ రవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నీల రాజు, టౌన్ అధ్యక్షుడు కైతరాజు రమేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు వొనపాకల ప్రసాద్, నాయకులు తక్కళ్లపల్లి రాజు, తిరుపతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, రఫీ, శ్రీనివాస్‌లతో గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## విశ్వతేజ డిగ్రీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



ములుగు జిల్లాకేంద్రంలోని విశ్వతేజ డిగ్రీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని కేయూ రిజిస్ట్రార్ వెంకట్రామిరెడ్డికి పీడీఎస్‌యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ములుగు కేంద్రంలో అద్దెభవనంలో నడుస్తున్న విశ్వతేజ ప్రైవేటు డిగ్రీ కళాశాల భవనం అద్దె చెల్లించకపోవడంతో భవన యజమాని భవనానికి తాళాలు వేసుకునిపోవడం, అధ్యాపకులకు జీతాలు ఇవ్వకపోవడంతో అధ్యాపకులు కళాశాలకు రావడం మానేశారు. దోస్త్ వెబ్‌సైట్‌లో కళాశాల పేరు లేకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. యూనివర్శిటి అధికారులను స్పందించగా వారు 30కిలోమీటర్ల దూరంలో ఉన్న కళాశాలకు బదిలీ చేస్తామని చెప్పడంతో ఆందోళన చెందిన విద్యార్థులు ములుగు జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ లేదా మహర్షి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు తమను బదిలీ చేయాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో శ్రవణ్, రంజిత్, పవన్, మణిశంకర్, విద్యార్థులు నవత, సాయికుమార్, ప్రణయ్, శ్రీను,వెన్నెల, అశ్విత తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డి కేటగిరి 2ఎంట్రెన్స్ పరీక్ష తేదీలు వెంటనే ప్రకటించాలి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:

కేయూ బీఎస్ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ వాసుదేవరెడ్డిని కలిసి వెంటనే పీహెచ్‌డీ క్యాటగిరి 2 ఎగ్జామ్ తేదీలను ప్రకటించాలని వినతిపత్రం ఇచ్చారు. పీహెచ్‌డీ కేటగిరి 2 నోటిఫికేషన్ విడుదల చేసి దాదాపు నాలుగు నెలలు అవుతున్నది కాబట్టి యూనివర్శిటి అధికారులు వెంటనే ఎంట్రెన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలని కోరారు. కల్లెపల్లి ప్రశాంత్, కట్కూరి రాహుల్, తుమ్మల రాకేష్, ప్రవీణ్, వెంకటేశ్, శ్రీనాథ్, సాయికృష్ణ అఖిల్, ప్రవీణ్, వంశీ, రాజు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన సీఐ శ్రీనివాసరావు

శాయంపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాసరావు రౌడీషీటర్లను హెచ్చరించారు. గురువారం శాయంపేట పోలీస్‌స్టేషన్‌ప రిధిలోని రౌడీషీటర్లకు చెడుప్రవర్తన కలిగిన వారిని ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు స్టేషన్‌కు పిలిపించారు. ఈసందర్భంగా వారికి సీఐ శ్రీనివాసరావు కౌన్సి లింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాల్లో, శాంతిభద్రతలకు గాని భంగం కలిగిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. గొడవలు, వివాదాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.

**- వాహనదారులు ఇబ్బందులు పడకూడదు..:**

శాయంపేట నుంచి కొత్తగట్టు సింగారం వెళ్లే దారి గుంతలమయం కావడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు అనే సమాచారం తెలుసుకున్న సీఐ ట్రాక్టర్ యూనియన్ వారి సహకారంతో రెండు ట్రిప్పుల డస్ట్‌పోయించి లెవల్ చేయించారు. ప్రయాణీకులకు ఇబ్బంది కలుగకుండా మానవత్వం చాటారు.




## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు వర్తింప చేయాలి



**నర్సంపేట, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్‌వాడి టీచర్, ఆయాలకు వర్తింప చేయాలని టిఆర్ఎస్‌కెవి రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమీషనర్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈ వినతిపత్రం ద్వారా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలు తీసుకునేది గౌరవ వేతనమైనందున అంగన్‌వాడీలకు అన్నిసంక్షేమ పథకాలు వర్తింపచేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు ఉపాధ్యక్షురాలు జంగం రాణి తదితరులు ఉన్నారు.

## ప్రధానమంత్రి కిసాన్ యోజనలో రైతులు సహాయం పొందాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే ప్రధానమంత్రి కిసాన్ యోజనలో ప్రతి రైతు తమ ఆధార్ కార్డుతో పాటు వివరాలను సంబంధిత వ్యవసాయ శాఖతో పాటు అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాలలో అందించి ఈ కేవైసీ నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఆర్ పరమేశ్వర్ మండల రైతులను కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని మొత్తం రైతులు 6626 మంది రైతులకు గాను 5034 మంది రైతులు నమోదు చేసుకున్నారని మిగతా 1592 మంది రైతులు ఈ కేవైసీలో ఇప్పటి వరకు నమోదు చేసుకోకపోవడంతో రాభోయే ప్రధానమంత్రి 12వ విడత పెట్టుబడి సహాయం రైతులకు అందించబడును. నమోదు చేసుకొని రైతులు వెంటనే వ్యవసాయశాఖ అధికారులకు త్వరితగతిన సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ఇంకా మూడు రోజులు మాత్రమే గడువు ఉంది. ఇది గమనించి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని రైతులను కోరారు.

## ప్రతి ఒక్కరు ఓటును అప్డేట్ చేయించుకోవాలి



**నెక్కొండ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ప్రతి ఒక్క ఓటరు తమ ఓటర్ ఐడిని ఆధార్‌తో లింక్ చేసి అప్డేట్ చేయించుకోవాలని తహసీల్దార్ డీఎస్ వెంకన్న అన్నారు. ఫామ్ 6, ఫామ్ 6బిపై అందరికి అవగాహన కల్పిచారు. ఒక్కొక్క గ్రామ సంఘం వారికి ప్రో గ్రెస్ రిపోర్ట్ కూడా తెలియజేయాలని ఏప గ్రామాలనైనే పూర్ ప్రోగ్రెస్ ఉందో ఆ గ్రామాలలోని వీవోఏలు వీవో ఓబీ అండ్ బీఎల్‌వోల సహకారంతో ఇట్టి పనిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేందర్, ఏపీఎం శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షులు లావణ్య, కార్యదర్శి నాగమణి, కోశాధికారి పద్మ, ఈసీ సభ్యులు మండల సమాఖ్య సీసీలు రవీందర్, ఏకాంబరం, శారద, వెంకటయ్య, మాణిక్యం, డీఎంజీ వెంకట్, పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో ఆహారాన్ని పరిశిలించిన అధికారులు

**నెక్కొండ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నెక్కొండ మండలంలోని పలు హాస్టళ్లలో ఆహారాన్ని ఎంఆర్‌వో డీఎస్.వెంకన్న, సిఐ హాతీరామ్, ఎస్ఐ సీమాపర్వీన్, నెక్కొండ తహసీల్దార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



హాస్టల్ నిర్వాహకులు ఆహార నిర్వాహణ బాధ్యులు భోజనం తయారిలో అశ్రద్ధ వహించకూడదని మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. పరిశుభ్రతను పాటిస్తు భోజనాన్ని తయారు చేయాలన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని పలు వార్డుల్లో గణపతి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 4వ వార్డులో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీంద్రరావు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి,కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, తుమ్మలపల్లి సందీప్, ములకల



మనీష్, సురేష్, పద్మావతి, నాగులు, సాంబయ్య, బాబురావు, వంశీకృష్ణ, అఖిల్, మనోజ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐకేఎఫ్ వరంగల్ జిల్లా ఉకపాధ్యక్షులు కేశెట్టి సదానందం అన్నారు. గురువారం రైతుల ఆత మ్రహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐకెఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను కౌలు రైతులను ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం కష్టించి పంట పండిస్తే సరైన ధరలు రాక చాలా మంది రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని బాగు చేస్తామని రైతులు బతుకు బాగు చేస్తామని గొప్పలు చెప్పుకుంటూ రైతులపై అనేక రకాల పనుల భారాలు మోపుతున్నాయని మండిపడ్డారు. రైతులకు కొత్త రుణాలు రాక ప్రైవేటు వ్యక్తుల మీద ఆధారపడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటకైనా రైతు రుణమాఫి చేసి ఉచిత ఎరువుల పథకాన్ని అమలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, మండల నాయకులు జన్ను రమేష్, సాంబయ్య, అచ్చానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థినికి విద్యా అవకాశం

**నర్సంపేట,సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నర్సంపేట నియోజకవర్గానికి చెందిన నెక్కొండ మండలం చింత నెక్కొండ గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన జన్ను యాకయ్య సునీత దంపతులు గత మూడు సంవత్సరాల క్రితం మరణించగా వారి యొక్క కూతురు జన్ను సుహాసినికి 8వ తరగతి ఏదైనా గురుకుల పాఠశాలలో విద్యా అవకాశం కల్పించాలని ఎబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించి వెంటనే సంబంధిత బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశ్వర్లు మరియు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల కార్యదర్శి మల్లయ్య బట్టు తీసుకవెళ్ళి నర్సంపేట డివిజన్‌లోని ఖానాపురం మండలంలోని ఐనపెల్లి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో జన్ను సుహాసినికి 8వ తరగతికి అడ్మిషన్ అవకాశం కల్పించినందుకు ఎబీఎస్ఎఫ్ తరపున బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశ్వర్లుకు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మహాత్మ జ్యోతిరావుపూలే, గురుకుల కార్యదర్శి మల్లయ్యబట్టు, వరంగల్ జిల్లా ఆర్‌సివో రామ్‌రెడ్డికి ఎబిఎస్ఎఫ్ తరుపున ప్రత్యేక ధన్యవాదులు తెలిపారు.



# ఉపాధ్యాయులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**- తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది**



**నల్లబెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 80 శాతం సభ్యత్వం కలిగిన పిఆర్‌టియు సంఘ ఉపాధ్యాయులతో పాటు ఇతర ఉపాధ్యాయ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఆ శాఖ మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్ అధ్యక్షతన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో అన్ని సంఘాల ఉపాధ్యాయుల భాగస్వామ్యం మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. ఉపాధ్యాయులు సంఘటితంగా ఉండి ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయడానికి తమవంతుగా కృషి చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘానికి కమ్యూనిటీ భవణాన్ని త్వరలోనే ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు ఇప్పిస్తానని ఆయన హామి ఇచ్చారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు నిర్వహిస్తామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి చిత్తశుద్ధితో పిఆర్‌టియు పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండలంలోని 317 జీవో ద్వారా ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోల సన్మానం నిర్వహించారు. అనంతరం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కార్యదర్శి ఉడుత రాజేందర్, తహసీల్దార్ మంజుల, స్థానిక సర్పంచ్, నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, ఇతర జిల్లాల బాధ్యులు, వరంగల్ జిల్లా బాద్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా మండల కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ గురుకులం కార్యక్రమంలో ములుగు ఎంపీపీ

### పిచ్చి మొక్కలు తొలగించిన ఎంపీపీ గంగ్రకోట

### విద్యార్థుల వసతుల గురించి అడిగి తెలుసుకున్న వైనం



**ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ గురుకుల కార్యక్రమంలో భాగంగా ములుగు ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ శుక్రవారం జాకారంలోని మినీ గురుకులంలో స్వచ్ఛ గురుకులం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వయంగా టీచర్లతో కలిసి పాఠశాల హాస్టల్ ఆవరణలో సుమారు గంట పాటు పిచ్చి మొక ్కలు తొలగించారు. విద్యార్థులతో మాట్లాడి వసతులు ఎలా ఉన్నాయి ? భోజనం ఎలా పెడుతున్నారు ? టీచర్ ్ర బోధన ఎలా చేస్తున్నారు ? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ గురుకులంలో విదార్థులకు ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని ఆమె పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణలో గాని, హాస్టల నిర్వహణలో గాని ఉపాధ్యాయులు, వార్డెన్ ప్రత్యేక శ్రద్ధతో ఉండాలని ఆమె సూచించారు. పాఠశాలలోకి గాని, హాస్టల్‌లోకి గాని పాములు, విష పురుగులు వచ్చే అవకాశం ఉంటుందని విద్యార్థులు, ఉపాధ్యాయులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆమె అన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, దోమలు, ఈగల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో తెరాస జిల్లా సీనియర్ నాయకులు గంగ్రకోట సుధీర్ యాదవ్, నాయకులు అజారుద్దీన్, వేణు, వెంకటేష్, అక్రమ్, కార్తీక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.




# పశువుల దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు




**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన ఎండి. ఇమ్రాన్ తండ్రి సైదులు ని పశువుల దొంగతనం కేసులో గురువారం అరెస్టు చేసి రిమాండ్‌పై ములుగు కోర్టుకు పంపుతున్నట్లు ఎస్ఐ రమేష్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ఇమ్రాన్ గత కొంత కాలం నుంచి పశువులను దొండతనం చేస్తూ అమ్ముకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ. 85 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ (2) ఇంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ ధృవ, శోభన్, సుధాకర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# గణనాథుని సేవలో మండల స్థాయి అధికారులు

### రామంజపూర్‌లో అన ్నదానం కార్యక్రమం

### హాజరైన ఎంపీపీ, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్సై

**వెంకటాపూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గణేశుని మండపం వద్ద గురువారం ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బోయిని భద్రయ్య అన్నదాతగా వ్యవహరించి మహాన్నదానం చేశారు. ఈ మహాన్నదానం కార్యక్రమానికి తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్సై తాజొద్దీన్‌లు హాజరై దేవుని సన్నిధిలో కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాని ్న ప్రారంభించి భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార ్యక్రమంలో గ్రామ



సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి, టిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కనీ ్వనర్ మునిగంటి నరేంద్ర చారి, వార్డు సభ్యులు సతీష్, అనిల్, కమిటీ సభ్యులు పూజారి సురేష్, పూజారి విజయ్, పూజారి రాజు, నాగుల సత్యనారాయణ, వెల్దండి శ్రీనివాస్, బత్తుల రాజు, జేరిపోతుల రాజు, వాసంపల్లి రమేష్, బొద్దుల రఘు, తడక రాజులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో 44 రోజుకు రిలే నిరహారదీక్షలు

### సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు




**ములుగు టౌన్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త**

మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు 44 రోజుకు చేరుకోగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి పాల్గొని సంఘీభావం తెలిపి తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం సాధన సమితి చేస్తున్న ఉద్యమ కార్యచరణకు అన్నిరకాలుగా మద్దతు ఉంటుందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సహాకరించకపోతే జిల్లా కేంద్రంలో ఈ ఉద్యమాన్ని ఉధృతిగా చేసే విధంగా కూడా సాధన సమితి నాయకులకు తమ సహాకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాద ్న సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, కుక్కల సంపత్, ఎడ్ల అనిల్‌రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, తాళ్లపెల్లి సాంబన్న, జక్కి రాము, అల్లెపు రాజు, జింక వేణు, చిమ్మని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామదాసు కుటుంబ సభ్యుల ఔదార్యం

### రూ. 75 వేలు విలువచేసే నోట్‌బుక్స్ పంపిణీ

### దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ములుగు డీఈఓ



**ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలంలోని చల్వాయి జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో వీరపనేని రామదాసు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు 300 మంది విద్యార్థులకు రూ. 75 వేలు విలువచేసే 2,500 నోటు పుస్తకాలను జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేయడం పట్ల ఆయన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో వారు సహాయ సహకారాలు ఇలాగే కొనసాగించాలని కోరారు. తదనంతరం ఆయన తరగతి గదులను పరిశీలించి, వివిధ విషయాలపై పఠనా నైపుణ్యాలను పరిశీలించి సంతృప్తి చెంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్ రావు, కరివేద సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు ఉప్పుతల ప్రసాద్, మోలుగూరి రమేష్, దామరాజు సమ్మయ్య, చల్లగురుగుల మల్లయ్య, శ్యాంసుందర్ రెడ్డి, రమాదేవి, శ్రీనివాస్ రావు, సరిత, మురళీధర్, వెంకటరమణమూర్తి, శ్రీదేవి, దీప్తి, వాసుదేవరెడ్డి, శివనాగేశ్వర్ రావు, రమేష్, మాధవి, లత పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకు టిఆర్ఎస్ అండగా ఉంటుంది

### ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి

**ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కపాడుకుంటూ వారి కుంటుంబాలకు అండగా ఉంటుందని ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. తాడ్వాయి మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యాక్షుడు ఆకుల బిక్షపతి ఇటీవల మృతి చెందగా గురువారం ఆయన దశదిన కర్మ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన నాగజ్యోతి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అలాగే దామెరవాయిలో టిఆర్ఎస్ కార్యకర్త మోరె చిన్న సమ్మయ్య మృతి చెందగా ఆయన కుటుంబాన్ని కూడా పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం సమ్మక్క సారలమ ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ కొర్నిబెల్లి శివయ్య, గంగారం సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వర్ రావు, దామెరవాయి సర్పంచ్, గంగారం టిఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు యాలం విక్రమ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రమేష్, రంగు సత్యం, ఇంద్రారెడ్డి, సోమనాగమ్మ, చందా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ వెంకటాపూర్ స్వచ్ఛతా పక్వాడా

**వెంకటాపూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని వెంకటాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమంలో శుక్రవారం జరిగింది. ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్ పర్యవేక్షణలో ఉపాధ్యాయులు నూనె ప్రవీణ, కొంపల్లి జమునలు విద్యార్థులకు హ్యాండ్ వాష్ గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భోజనానికి ముందు, తిన్న తరువాత చేతులను పరిశుభ్రంగా కుడుగుకొని భుజించాలని సూచించారు. అలాగే సురక్షిత నీటిని త్రాగాలని, ఈగలు వాలిన భోజనం కాకుండా వేడి ఆహార పదార్థాలు తినాలని తెలిపారు. విద్యార్థులు ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు ప్రబల కుండా తగిన జాగ్రలు తీసుకోవాలని వారు విద్యార్థులకు వివరించారు. నీటిని వృధా చేయరాదని, ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని వారు తెలిపారు. విద్యార్థులు ప్రతి రోజు ఉదయం కాలకృత్యాలు తీరు ్చకోవాలని, విధిగా స్నానం చేయాలని, ఉతికిన దుస్తులు ధరించి పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద అన్నధానం

### నిమజ్జనానికి ముల్లకట్ట వద్ద ఏర్పాట్లు

### ముగింపు దశకు చేరుకున్న వినాయక నవరాత్రులు

**మంగపేట సెప్టెంబర్08, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని వినాయక నవరాత్రులు ముగింపు దశకు చేరుకోవడంతో వినాయక మండపాల వద్ద అన్నధాన కార్యక్రమాలు ఊపందుకున్నాయి. మంగపేట మండలంలోని కమలాపురంలో పాతూరు, గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద , ఎస్సీ కాలనీలో, రాజుపేటలో, మల్లూరు, మామిడిగూడెం తదితర గ్రామాల్లో నేడు ప్రత్యేక పూజల అనంతరం అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా మంగపేట ఎస్ఐ తాహెర్‌బాబా హాజరై అన్నధాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**నిమజ్జనంలో తగు జాగ్రత్తలు పాటించాలి. ఎస్ఐ**

డిజేలకు ఎట్టిపరిస్థితుల్లో అనుమతులు లేవుజిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారుల ఆదేశానుసారం వినయక కమిటీలు నడవాలని ఊరేగింపు, నిమజ్జనం సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని మంగపేట ఎస్ఐ తాహెర్‌బాబా గురువారం సూచించారు. ఆయా కమిటీల వారు దేవుని వద్ద ఉన్న హుండి, లడ్డు వేలం పాటలు త్వరగా పూర్తి చేసుకోవాలని, అదే విదంగా విగ్రహాలను త్వరగా తీసుకు వెళ్ళడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు.



ఏటూర్‌నాగారం మండలంలోని ముల్లకట్ట బ్రిడ్జి వద్ద నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ అక్కడ నిమజ్జనం చేయాలని మరి ఎక్కడా నిమజ్జనానికి అనుమతులు లేవని తెలిపారు. అదే విదంగా ఊరేగింపులో డిజే సౌండ్ బాక్స్‌లకు అనుమతులు ఎట్టి పరిస్థితుల్లో లేవని ప్రతీ ఒక్కరూ దీనిని గమనించాలని ఎస్ఐ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిడిందని, ఎవరైనా నిబంధనలు అతి క్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# జిల్లాలో పంట నమోదు వివరాల ప్రకారం సాగు చేయాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా పంట నమోదు వివరాల ప్రకారం వరి సాగు దిగుబడి అంచనాలు సరిపోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యానవన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు విస్తరణ, రైతు భీమా, ప్రధానమంత్రి కిసాన్, ఎరువుల నిల్వలు, సాగు దిగుబడి పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. వానాకాలం సీజన్‌లో వివిధ పంటల సాగు 4 లక్షల ఎకరాలలో అయిందని, రైతు భీమా పథకం రైతు మరణిస్తే నాలుగు రోజుల్లో ధృవీకరించాలని, దీంతో ఆ కుటుంబానికి భీమా సౌకర్యం ఇచ్చేలా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్, జిల్లా ఉద్యానవన జిల్లా అధికారి సూర్యనారాయణ, ఏడిఏలు శోభన్‌బాబు, లక్ష్మినారాయణ, రాజ నరేంద్ర, పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



కట్టుదిట్టమైన ఏర్పాట్లు, భద్రత నడుమ గణేష్ నిమజ్జనం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఈ నెల 9, 10 తేదీలలో నిర్వహించే గణేష్ నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశామన్నారు. అదేవిధంగా సిసి కెమెరాలతో పాటు కంట్రోల్ రూం ఏర్పాటు నిమజ్జన ప్రదేశాలలో గజ ఈతగాళ్ల నియామకం, విద్యుత్ ఏర్పాట్లు, తదితర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో గణేష్ శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు సహకరించాలన్నారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా జనగామ జిల్లా

## కలెక్టర్‌ను ప్రశంసించిన కేంద్ర జలశక్తి అభియాన్ నోడల్ అధికారుల బృందం



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలుచేయడంలో జిల్లా యంత్రాంగం చూపిన చొరవ అభినందనీయమని కేంద్ర జలశక్తి అభియాన్ జాయింట్ సెక్రటరీ ఎస్ఇ రిజ్వి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాపర్యటనకు వచ్చిన కేంద్ర జలశక్తి అభియాన్ బృంద సభ్యులు జాయింట్ సెక్రటరీ ఎస్ఈ రిజ్వి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సీబీ సింగ్‌లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధ్యక్షతన కేంద్ర పథకాలు అమలు పరుస్తున్న జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వివరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 1,39,238కుటుంబాలు ఉండగా అందులో 52వేల అర్బన్‌లో ఉన్నాయన్నారు. 1.32లోల జాబ్‌కార్డులు జారీచేసి ప్రతీ ఒక్కరికి వందరోజుల పనికల్పించడం జరిగిందన్నారు. 1200మంది దివ్యాంగులు కూడా ఉపాధిహామీ పనులను వినియోగించుకున్నట్లు తెలియచేశారు. గ్రామాలలో ఉపాధిహామీ పథకం కింద లక్ష్యాలకు మించి విజయవంతంగా చేపడుతున్న పనుల వివరాలను, బచ్చన్నపేటలో హార్వెస్టింగ్, కాంటూరు కందకాలు, అటవీశాఖ హరితహారం, జాఫర్‌గడ్‌లో పారంపాండ్స్ పనితీరును వివరించారు. పారం పాండ్‌లు, మల్చింగ్ యూనిట్‌లకు 50శాతం సబ్సిడీ ఇవ్వడంతో రైతులు ఆసక్తి చూపుతున్నట్లు తెలియచేశారు. పల్లెప్రగతి పట్టణ ప్రగతి కార్యక్రమాలతో గ్రామపంచాయతీలు బలోపేతం అయ్యాయని ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాన్కర్‌లను సమకూర్చుకోవడంతో పారిశుధ్యం మెరుగైందని రోగాలు కూడా తగ్గాయని అన్నారు. ప్రజలకు తడిపొడి చెత్తపై అవగాహన కల్పిస్తూ సేకరించిన చెత్తకూడా వర్మీకంపోస్టుగా మారుస్తూ గ్రామపంచాయతీకి ఆదాయ వనరుగా ఏర్పాటుచేశామన్నారు. నీటిపారుదల శాఖ కింద చేపట్టిన కాలువల నిర్మాణ పనులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారాయని, రైతులు కూడా నీటి వినియోగంలో భాగస్వామ్యం పెరగడం బాధ్యత పెంచినట్లు అయ్యిందన్నారు. తద్వారా పెరిగిన ఆయకుట్ట కూడా పెరిగిందని నీటిపారుదల శాఖ అధికారులు వివరించారు. జిల్లాలో 965చెరువులు ఉన్నాయని, వీటిద్వారా నాలుగు విడతలుగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకం ద్వారా భూగర్భజలాలు పెరిగినట్లు శాఖ అధికారులు వివరించారు. దేవరుప్పుల మండలంలోని రామరాజుపల్లి వద్ద పల్లె చెరువు, జనగామ మండలం వడ్లకొండ వద్ద అన్నారపు చెరువు, దేవరుప్పుల మండలం పెద్దమడూరు వద్ద యశ్వంతాపూర్ వాగులపై నిర్మించిన చెక్‌డ్యాంలతో ఆయా ప్రాంతాల్లో భూగర్భజలాలను పెంచాయని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ప్రతీ సంవత్సరం 2.42మీటర్ల భూగర్భజలాలు పెరుగుతున్నట్లు తెలియచేశారు. గత మూడుసంవత్సరాలుగా జలశక్తి అభియాన్ కింద చేపట్టిన పనులు సత్ఫలితాలు ఇస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ కాంప్లెక్స్‌లోని డీఆర్‌డీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జలశక్తి అభియాన్ ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం తిలకించింది. జనగామ మండలం వడ్లకొండలో పామాయిల్ తోటను సందర్శించి రైతులతో మాట్లాడారు. హైదరాబాద్ రోడ్‌లోని 36ఎకరాలలో చేపట్టిన పామాయిల్ నర్సరీని సందర్శించి కేంద్ర బృందం పరిశీలించింది. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దులహామీద్, జడ్పీసీఈవో విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, నీటిపారుదల శాఖ అధికారి సుధీర్, ఉద్యాన వన శాఖ అధికారి లత, ఎంపీడీవో సంపత్‌కుమార్, వడ్లకొండ సర్పంచ్ బొల్లం శారద, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లాయిగూడెం యువకుడికి డాక్టరేట్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన దాసి జ్ఞానేశ్వర్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. యువకుడు వరంగల్‌లోని నిట్ కళాశాలలో భౌతికశాస్త్రం విభాగంలో ప్రొఫేసర్ కే.రంగరాజు పర్యవేక్షణలో సొల్యూషన్ ప్రాసెస్డ్ హైబ్రీడ్ తిన్ ఫిలిమ్స్ అండ్ స్ట్రాటజీ టూ ఇన్ప్రూఆఫ్తో ఎలక్ట్రానిక్ డివైస్ ఫర్ఫామెన్స్ అనే అంశంపై పరిశోధనలు పూర్తి చేశారు. అట్టి పరిశోధనలు నిట్ కళాశాలకు సమర్పించడంతో వాటిని పర్యవేక్షణ అనంతరం అవార్డుకు ఎంపిక కాగా ప్రొఫేసర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతం నుండి పరిశోధనలు పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్న జ్ఞానేశ్వర్‌ను మిత్రులు, కుటుంబ సభ్యులు బందువులు అభినందించారు.

# సంక్షేమ పథకాలతో నిరుపేదలకు అండ

**దుగ్గొండి, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చాపలబండ, బందంపల్లి, గిర్నిబావి, నాచినపల్లి, పోనకల్, తొగర్రాయి, రేకంపల్లి, చలపర్తి, మహ్మదాపురం తిమ్మంపేట గ్రామాల్లో గురువారం ఆసరా పెన్షన్ పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పథకాలను ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తున్నాడన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు బీడీ కార్మికులు గీతాకార్మికులకు ఫలాలను ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తున్నాడన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ రెండు పంటలకు నీరు రైతు బీమా పథకాలను కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి మనోధైర్యం కల్పిస్తున్నాడన్నారు. రాజకీయాలకు అతీతంగా ఫలాలను అందిస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో కేసీఆర్ గణతే అన్నారు. మత్స్యకారులకు చేపలు, యాదవ కులస్తులకు గొర్రెలను అందజేస్తున్నామన్నారు. వృద్ధులు, వితంతువులు ఒంటిరి మహిళలు ఎవరిపైన ఆధారపడకుండా పెన్షన్‌లను మంజూరి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 12వేల మందికి పెన్షన్‌లను మంజూరి చేస్తున్నామన్నారు. అర్హులైన వారికి పెన్షన్లు అందేలా చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామానికి మౌళిక వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. గిర్నిబావి నుండి నల్లబెల్లి వరకు రోడ్డును మంజూరి చేసే విధంగా చేస్తామన్నారు. రెండు సంవత్సరాలు కరోనా వైరస్‌తో అనేక ఇబ్బందులు పడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, వైస్ఎంపిపి పల్లాటి జయపాల్‌రెడ్డి, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, సర్పంచ్‌లు ఏడెల్లి రజిత ఉమేష్‌రెడ్డి, మొగ్గం మహేందర్, కూస సమత రాజు, పెండ్యాల మమత రాజు, బొమ్మకంటి వెంకటేశ్వర్లు ఊర్మిళ, ఓడేటి తిరుపతిరెడ్డి, ముదురకోల శారదకృష్ణ, మోడెం విద్యాసాగర్, ఎంపిటిసిలు పిండి కుమారస్వామి, బండి జగన్నాథం, సొసైటి చైర్మన్లు సుకినె రాజేశ్వర్‌రావు, గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఊరటి మైపాల్‌రెడ్డి, తుమ్మలపల్లి మహేందర్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, శంకేషి కమలాకర్, జంగ రాజిరెడ్డి, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, పొన్నం మొగిళి నూతనకంటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, ప్రవీణ్‌కుమార్, స్రవంతి, మంజుల, రమేష్ సతీష్, మేర్గు రాంబాబు తదిలరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా తొర్రురు,పెద్దవంగర ప్రధాన రహదారి

## తొర్రురు,పెద్దవంగర ప్రధాన రహదారిపై ఘటన

**పెద్దవంగర,సెప్టెంబర్ 08, ప్రభాతవార్త**

మండలంలోని చిన్నవంగర,ఎల్‌బి తండా శివారు ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలో ద్విచక్ర వాహనం పడి ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల గ్రామానికి చెందిన పెందోట సోమయ్య సులోచన దంపతులు గురువారం తోర్రుర్ నుండి చిట్యాల గ్రామానికి వస్తున్న క్రమంలో టేకుల మైసమ్మ అలయం సమిపంలో రహదారిపై ఏర్పడిన గుంతలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా కోట్టింది. దీంతో ఆ దంపతులకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సహాయంతో తోర్రుర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### ప్రమాదంగా మారిన పట్టించుకోరా...?

తోర్రుర్ నుండి పెద్దవంగర ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. సహజంగా రహదారిపై గుంతలు ఏర్పడితే పూడ్చల్సిన ఆర్ అండ్ బి అధికారులే గుంతలను చూసి పూడ్చకుండా వదిలేయడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు జరిగే ఈ రహదారిపై అధికారుల నిర్లక్ష్యం కోట్టుకోచ్చినట్టు కనబడుతుంది. అర్ అండ్ బి శాఖ వారు అప్పుడప్పుడు గుంతలను పూడ్చుతున్నప్పటీకి అవి నాణ్యతగా లేకపోవడంతో గుంతల్లో పూడ్చిన చిప్స్ బయటకు రావడం వలన మరిన్ని ప్రమాదాలు జరుగుతున్నాయని వారు వాపోతున్నారు. ఎల్ బి తండా సమిపంలోని టేకుల మైసమ్మ అలయం ఎదరుగా, ఇంకా అనేక చోట్ల కంకర తేలి గుంతలు దర్శనమిస్తున్నాయని రాత్రి పూటే కాదు పగటి పూట కూడా ఈ గుంతల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని వారు అవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను ఎంతకాలం భరించాలని, వీటికి శాశ్వత పరిష్కారం లేదా అని సంబంధిత శాఖ అధికారులను వీరు ప్రశ్నీస్తున్నారు. అసలు అర్ అండ్ బి అధికారులు ఉన్నారా..? అనే అనుమానం కలుగుతుంది. వారి నిర్లక్ష్యం కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురువుతున్నారు. గుంతలలో వాహనాలు నడుపాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంత అలాగే ఉంటే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇప్పటికైన అధికారులు ,ప్రభుత్వ ప్రజాప్రతి నిధులు వెంటనే దృష్టి సారించి రోడ్డు మరమ్మత్తు నాణ్యతతో చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



# కొండచిలువను పట్టుకున్న రెస్క్యూ టీం



**ఐనవోలు,సెప్టెంబర్08,ప్రభాతవార్త** మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో గల రామ్ చెరువు వద్ద కొండచిలువను స్తానిక రైతులు షార్ల సునిల్, తిరుపతిరెడ్డి, కుమార్‌లు గుర్తించారు. ఇట్టి విషయాన్ని సర్పంచ్ గండి మల్లిక రమేష్,ఎంపీటీసీ బీరం మౌనిక దేవేందర్‌కు చెప్పారు. వెంటనే ప్రజాప్రతినిధులు వరంగల్ జంతు ప్రదర్శనశాల రెస్క్యూ టీంకు సమాచారం అందించారు.

గ్రామ చెరువు వద్దకు చేరుకున్న రెస్క్యూ టీం కొండచిలువను పట్టుకున్నట్లు జూ పార్క్ రెస్క్యూ టీం సెక్షన్ ఆఫీసర్ రాందాస్ తెలిపారు.కొండ చిలువ 6 ఫీట్ల పొడవు ఉంటుందని ఆయన తెలిపారు.కొండచిలువను పట్టుకునే క్రమంలో స్వల్ప గాయం కాగా చికిత్స నిమిత్తం జూ పార్క్‌కు తరలించినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అటవీ ప్రాంతంలో వదిలేయడం జరుగుతుందని తెలిపారు.రెస్క్యూ టీం సిబ్బంది. స్తానికులు తదితరులు ఉన్నారు.

# ప్రజల ఆశీర్వాదమే నాకు అండ

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**సంగెం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

ప్రజల ఆశీర్వాదమే నాకు ఎల్లపుడూ అండగా ఉంటుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి 53వ వసంతలోకి అడుగిడుతున్న సందర్భంగా తమ నివాసంలో గురువారం పర్కాల నియోజకవర్గ ప్రజాప్రతినిధులు కార్యకర్తల సమక్షంలో తన జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించుకున్నారు. ధర్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్బంగా సంగెం మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లోనూ, తండాల్లోను, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను, ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ధర్మారెడ్డిని శాలువలు భారీ గజమాలతో ఘనంగా సత్కరించి ఆయనకు, జన్మదిన శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ మీరు అందించిన అభిమానం, నాకు కొండంత అండగా ఉంటుందని మీ సహృదయత్వానికి ఋణపడిఉన్నానని ఎల్లపుడు మీకు నేను అండగా ఉంటూ కనుసన్నల్లోని కంటిపాపలా కాపాడుకుంటానని మీ సేవ కోసం ఎళ్లవేళలా తలుపులు తెరిచే ఉంటాయని మీకు సేవ చేయడమే నాయొక్క లక్ష్యయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, గీసుగొండ మండల జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, గ్రేన్ మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం, సంగెం మండల రైతు సమితీ అధ్యక్షులు కే.నరహరి, వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రంగరాజు నర్సింహస్వామి, సంగెం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, సంగెం టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి సారంగపాని, వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షులుయార అద్యక్షులు పసునూరి సారంగపాణి, వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షులు, యార బాలకృష్ణ, సంగెం మండల టీఆర్ఎస్ పార్టీ యూత్ అద్యక్షులు పెండ్లి పురుషోత్తం, మాజీ ఎంపీపీలు చొల్లేటి వీరాచారి దొనికన మల్లయ్య సర్పంచ్‌లు జీ. మంగ్యానాయక్ డోలి రాధ చిన్ని కరజుగుత్త రమాగోపాల్, దొనికెల రమాశ్రీనివాస్, గూడ కుమారస్వామి, గన్నుశారద సంపత్, కావటి వెంకటయ్య బొంపెల్లి జయశ్రీదిలీప్, సర్పంచ్ పులుగూర్ సాగర్‌రెడ్డి, నాయకులు దూప సమ్మయ్య యాదవ్, బత్తుల శ్రీనివాస్ యాదవ్, సాగర్ రెడ్డి, నాయకులు దూప సమ్మయ్య యాదవ్, బత్తుల శ్రీనివాస్ యాదవ్, మునుకుంట్ల కోటి, కే.సదయ్య గౌడ్, ఎం. మోహన్, అప్పెన నాగార్జున శర్మ వీరగోని రాజ్‌కుమార్, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 40వ డివిజన్ స్మశాన వాటికల అభివృద్ధికి నిధుల మంజూరు



**ఖిలావరంగల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

కరీమాబాద్ 40వ డివిజన్‌లోని ఉప్పరోని కుంట స్మశాన వాటిక డీకే నగర్ వద్ద గల కురుమ స్మశాన వాటిక ఉర్సు గుట్ట వద్ద గల స్మశాన వాటికల అభివృద్ధికి కోట 40లక్షల రూపాయల నిధులు మంజూర య్యాయని త్వరలోనే వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చొరవ మేరకు త్వరలోనే టెండర్లు పిలువబడతాయని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సు హిందూ స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనేకమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చినందున వాటి అభివృద్ధి పనుల కోసం సీఎంనే నిధుల ద్వారా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో హిందూస్మశాన వాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మాచర్ల దీన్‌దయాల్, వనం కుమార్, ఆవునూరి రామన్న బైరి నాగరాజు, మరుపల్ల గౌతమ్, వంగరి సురేష్, దూడ బాల కొమురెల్లి, కట్కూర్ రాజేష్‌లు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవ మండపాలను సందర్శించిన తరుణ్ జోషి



**కాశిబుగ్గ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రేటర్ వరంగల్ మహానగరంలోని పలు డివిజన్లలోని గణపతి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు నగరంలోని గణపతి మండపాలను పర్యవేక్షించిన వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఐపీఎస్. ఇందులో భాగంగా పోలీస్ కమీషనర్‌ను కాశిబుగ్గ వర్తక సంఘం నిర్వాహకులు, అర్చకులు వేద మంత్రాలతో ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలో వారు పాల్గొన్నారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు, ప్రత్యేక లడ్డును అందించి అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం సెంట్రల్ జోన్ డీసీపీ అశోక్ కుమార్, అదనపు డీసీపీ వైభవ్ గైక్వాడ్‌లతో పాటు విచ్చేసిన అతిథులకు ఫ్లవర్ బొకేలు ఇచ్చి కాశిబుగ్గ వర్తకసంఘం వారు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్, ఇంతేజార్‌గంజ్ సీఐడీ మల్లేష్ యాదవ్ ట్రాఫిక్ సీఐ బాబులాల్, ఎస్సైలు పి. శ్రీకాంత్; కాశిబుగ్గ వర్తక సంఘం పెద్దలు, నాయకులు మాజీ కార్పోరేటర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అక్షరాస్యత ర్యాలీ



**నడికూడ,ప్రభాతవార్త:** ప్రపంచ అక్షరాస్యత దనోత్సవం సందర్బంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులచే అక్షరాస్యత ర్యాలీ నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రదానోపాధ్యాయుడు అచ్చ సుదర ్శన్ జెండా ఊపి ర్యాలిని ప్రారంబించారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని అందరికి విద్య అందించాలి,అందరూ చదవాలి అందరూ ఎదగాలి,అక్షరం ఆయుదం,ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు,పనికి ఎందుకు తొందర చదువుకో ముందర అంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ ర్యాలీలు ఉపాద్యాయులు విజేందర్,శ్రీదేవి,బాబురావు, విద్యార్థులు

# వరంగల్ వార్త

## దామెరలో పోషక ఆహార వారోత్సవాలు



**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని దామెర గ్రామంలో ఘనంగా పోషణ మాసం సందర్భంగా పోషక వారోత్సవాలు అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు మొదలగు వారికి పోషకాహార విలువల గురించి తెలియజేసి వారికి అందించాలని ఈ సందర్భంగా అన్నారు. అదే విధంగా బరువు తగ్గిన (సామ్యం) పిల్లలను గుర్తించి వారికి పోషకాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రేమలత కౌశల్య త్రివేణి, శ్యామల, రేవతి, గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో ఉంటే సహకరిస్తా : ఎస్సై ప్రవీణ్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

సత్ప్రవర్తనతో ఉంటే సహకరిస్తానని రౌడీషీటర్లను ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. ముల్కనూర్ పోలీస్టేషన్ల పరిధిలోని గ్రామాలలో పంచాయితీలు గాని భూ తగాదాలు గానీ గొడవలు లేకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని చట్ట వ్యతిరేక క్రిమినల్ కేసుల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని రౌడీషీటర్ల కౌన్సిలింగ్ ఇస్తూ ఎస్సై హెచ్చరించారు. రౌడీ షీటర్లు అందరినీ భీమదేవరపల్లి మండల తహశీల్దార్ ముందు బైండోవర్ చేయబడ్డారని ఎస్సై తెలిపారు.

## నీట్ యూజీ ఫలితాల్లో 5వ ర్యాంక్ సాధించిన సిద్ధార్థ

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి సిద్ధార్థ రావుకు నీట్‌లో యూజీ 2022 ఫలితాల్లో ఆల్ఇండియా 5వ ర్యాంక్ సాధించినందుకు సూరారం గ్రామ ప్రజలు సర్పంచ్ కుర్ర సాంబమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి సిద్ధార్థ రావును ఘనంగా సన్మానించి సూరారం గ్రామానికి పేరు ప్రత్యేకతలు తెచ్చినందుకు ఘనంగా సన్మానంచి స్వీట్లు పండ్లు పంపిణీ చేసి అతని విద్యా విధానాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తంగేడ నగేష్ ఉపసర్పంచ్ ప్రహల్లాదరావు, ఎర్రబెల్లి సంపత్ రావు, మాజీ సర్పంచ్ బీప కొమురయ్య తదితర విద్యావేత్తలు వ్యవసాయ దారులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# యువత సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



**జఫర్‌గడ్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** యువత ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెరాస మండల యూత్ కమిటీ అధ్యక్షుడు తాటికాయల చేతన్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షులు పల్లెపాటి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపీపీ జడ్పీటీసీ మండలపార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ తెరాస పార్టీ బలోపేతానికి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకపోవడానికి జరిగే యువ ఆత్మీయ సమ్మేళనానికి జఫర్‌గడ్ మండల వ్యాప్తంగా యువతీ యువకులు అత్యధికంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంఒలని ఈనెల 11న బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, యువత అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి మహేందర్‌రెడ్డి, మండల రైతుకోఆర్డినేటర్ శంకర్, ఎంపీటీసీ ఇల్లందుల స్రవంతి, మండల మహిళ అధ్యక్షురాలు గోలి కవితరెడ్డి, ప్యాక్ వైస్ చైర్మన్ నర్సింగం, సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీడైరెక్టర్ రాజ్‌కుమార్, మండల అధికారప్రతినిధి రాజు, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్, కుల్ల రాజు,భాస్కర్, అనిల్‌కుమార్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండప నిర్వాహకులకు గణేష్ ఉత్సవ సమితి కండువాల వితరణ

**జనగామ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండప నిర్వాహకుల సమావేశం గీతాశ్రమంలో జరిగింది. జనగామ నగరంలోని వివిధ మండపాల వారు పాల్గొన్నారు. వారికి గణేష్ ఉత్సవ సమితి కండువాలను వితరణ చేసింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు మంచాల రవీందర్ మాట్లాడుతూ ఈసంవత్సరం నిమజ్జనానికి ప్రభుత్వం అన్నిరకాలుగా హిందువులను ఇబ్బందులపాలు చేస్తుందని, ఈ వైఖరి ప్రభుత్వ అధికారులకు మంచిది కాదని, ఇప్పటికైనా అధికారులు హిందువుల పట్లపక్షపాత వైఖరిని మానుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తుంది. ఏర్పాట్లలో కూడా ఇబ్బంది పెట్టవద్దని గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా గణేష్ ఉత్సవ సమితి కోరుతుందన్నారు. మండప నిర్వహణకు తగు సూచనలు సలహాలు ఇచ్చి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిమజ్జనం సాఫీగా జరిగేవిధంగా ఉత్సవ సమితి కృషిచేస్తుందని జిల్లా అధ్యక్షుడు మంచాల రవీందర్, వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడు గునిగంటి రామకృష్ణ,కార్యదర్శి బచ్చుబాలనారాయణ, గుజ్జుల కుమార , వివిధ మండపాల వారు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి సంచారం
### భయాందోళనలో ప్రజలు

**జఫర్‌గడ్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని వడ్డేగూడెం సమీపంలోగల గుట్టప్రాంతంలో ఎలుగుబంటి సంచరిస్తుండడంతో ప్రజలు భయంతో గురవుతున్నారని ఎంపీటీసీ ఇల్లందుల స్రవంతి అన్నారు. గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జరీనా, మోహన్ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని ఎలుగుబంటి సమాచారం సేకరించారు. ఈసందర్భంగా ఎలుగుబంటి ఆనవాళ్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎలుగుబంటినుంచి రక్షించుకోవాలంటే ఎలాంటి చర్యలు చేపట్టాలో గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అందరు గుంపులుగా శబ్ధం చేసుకుంటూ వెళ్లాలని అన్నారు. ఎవరికైనా మరలా ఎలుగుబంటి కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తాటికాయల నర్సింగమ్, తాటికాయల యాకయ్య, రవి, శోభన్, కిరణ్, శేఖర్, శివ, మారపల్లిరాజు, ఇల్లందుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గురుకులంలో కిచెన్ క్లీనింగ్ నిర్వహణ

**జనగామ టౌన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేట మహిళా గిరిజన డిగ్రీ గురుకుల కళాశాలలో స్వచ్ఛ గురుకులం కార్యక్రమం సందర్భంగా నాల్గవ రోజు గురువారం జరిగిన కిచెన్‌క్లీనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, ఫిజిషియన్ నేహా తబస్సుం పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలా మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ రజిత, అధ్యాపక బృందం, విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వినాయక మండపంలో డాక్టర్ దీక్షితులు చే అన్నమాచార్యకీర్తనలు

**జనగామ టౌన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



జనగామ పట్టణంలో కూరగాయల మార్కెట్ వీధిలో గల గణేష్ నవరాత్రుల సందర్భంగా డాక్టర్ దీక్షితులు సు బ్రహ్మణం స్త్రీకంట గాయకులు శ్రీ అన్నమాచార్యకీర్తనలు పాడడం ఆనంద దాయకంగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పోకలజమున లింగయ్య అన్నారు. కూరగాయల మార్కెట్ వీధిలో వార్డుకౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వేదికపై డాక్టర్ దీక్షితులు పాటలు పాడడం అభినందనీయమని, దీక్షితులుకు 202అవార్డులు రావడం జరిగిందని, అందులోనంది అవార్డు కూడా ఉందని, తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా పాటలు పాడడం జరుగుతుందని, గిన్నిస్‌బుక్ సర్టిఫికెట్ కూడా పొందడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, గుర్రం నాగరాజు, యూత్ గణేష్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## డీజేలకు ఎలాంటి అనుమతి లేదు
### - సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



వినాయక నిమజ్జనం కార్యక్రమంలో డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సౌండ్‌పొల్యూషన్ శాంతిభద్రతలలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకుచెందిన డీజే యజమానులు అలాగే ఆపరేటర్లతో గురువారం సమావేశం ఏర్పాటు చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఒకవేళ ఎవరైనా కావాలని పోలీసువారి సూచనలు అతిక్రమిస్తే వారి డీజేలను సీజ్‌చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రావణ్‌కుమార్, డీజే ఆపరేటర్లు పాల్గొన్నారు.

**- కొడకండ్లలో..:**

మండల పోలీస్‌స్టేషన్ పరిధిలోగల ప్రతీ వినాయకుని వద్ద ఉన్న కమిటీ సభ్యుల అందరితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో శుక్రవారం జరగబోయే నిమజ్జనానికి సంబంధించి ఎస్ఐ ఎల్.కొమురెల్లి మాట్లాడుతూ వినాయక మండప నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విధంగా నిబంధనల ప్రకారం వినాయకుడిని నిమ్జన చేయాలన్నారు. ఊరేగింపులో ఎలాంటి డీజే అనుమతి లేదని. వినాయక వాహనాలు నడిపే డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపకూడదన్నారు. చెరువులకు వెళ్లు దారి రోడ్డు గుంతలు లేకుండా చూడాలని, చెరువు వద్ద లైటింగ్ ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. అలాగే చెరువు వద్ద గజ ఈతగాళ్లు ఉండేలా చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లగడ్డ మండపంలో గణేషున్ని దర్శించుకున్న ఏసీపీ

**జనగామ కల్చరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ గణేష్ పందిరి వద్ద గణేషున్ని గురువారం జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఎస్‌బి వెంకట్‌రెడ్డి దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ వినాయకుడికి పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

## ఏడీఈగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని విద్యుత్‌శాఖ సబ్‌డివిజన్ కార్యాలయంలో గతంలో ఏడీఈగా విధులు నిర్వహించిన చల్లా పాపిరెడ్డి బదిలీపై దేవరుప్పుల మండలానికి వెళ్లారు. దేవరప్పుల మండలపరిధిలో ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ బదిలీపై స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి రావడం జరిగింది. ఈమేరకు గురువారం సత్యనారాయణ ఏడీఈగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టౌన్ ఏఈ పులిచంద్రమోహన్, ఐఎన్‌టీయుసీ 327జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం ఐలేష్, డివిజన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డిలు ఏడీఈ సత్యనారాయణను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో లైన్‌మెన్ వాసం శ్రీధర్, యుగెంధర్, రిటైర్డు ఎల్ఐసీ భిక్షపతి, సుధాకర్, వెంకటయ్య, రాజయ్య, కట్టర్ సతీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి వైస్‌ఎంపీపీ ఆర్థికసాయం

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



స్టేషన్‌ఘన్‌ఫూర్ మండలం తాటికొండ గ్రామంలోని 4వ వార్డులోని రొడ్డబాబు అనారోగ్య కారణాలతో బుధవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా గురువారం వైస్ ఎంపీపీ చల్లసుధీర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేలు ఆర్థికసాయం అందించారు. చిన్నపిల్లలైన మృతుడి కుమారుడు, కుమార్తెలను ఆదుకుంటామని వైస్‌ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు మారపాక రేణుక, ఎడమ లావణ్య, గ్రామపెద్దలు గునిగంటి మల్లయ్య, బాణాల అగాధం, బాణాల సమ్మయ్య, రొడ్డరాజు, మారపాక జోజి, ఉబ్బని రాములు, యూత్‌నాయకులు మారపాక యుగెంధర్, బలిజ రాజు, బొల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ మాసోత్సవాలు

**-గ్రామాల్లో ర్యాలీలు..పౌష్టికాహారంపై సూచనలు**

**కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

తల్లీబిడ్డల ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ మాసోత్సవ కార్యక్రమాలను మహదేవపూర్ ఐసిడిఎస్ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ ఆర్.రాధిక అన్నారు. గురువారం కాటారం, ఒడిపిలవంచ గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లీపూర్, ధన్వాడ, దామెరకుంట మరియు శంకరాంపల్లి తదితర గ్రామాలలో పోషణ మాసోత్సవ కార్యక్రమాలను నిర్వహించి ర్యాలీలు, పోషకాహారంపై ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాటారంలో నిర్వహించిన కార్యక్రమానికి సిడిపిఓ ఆర్.రాధిక, ఒడిపిలవంచ జిపి పరిధిలోని అల్లీపూర్, ధన్వాడలో జరిగిన



కార్యక్రమాలకు సూపర్‌వైజర్ పి.అరుణ హాజరై మాట్లాడారు. పౌష్టికాహారం తీసుకున్న తల్లి పాలు తాగిన బిడ్డ బలంగా ఉంటారని తెలిపారు. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలే శ్రేష్టమని, తల్లిపాలలో బిడ్డకు అవసరమైన అన్ని రకాల పోషకాలు ఉంటాయని వివరించారు. తల్లిపాలతో పాటు ఇచ్చే అదనపు ఆహారంలో పండ్లు, జావలు ఉడికించిన ఆకుకూరలు, ఇడ్లీ, పాలలో నానబెట్టిన రొట్టె, ఉడకబెట్టిన గుడ్డులోని తెల్లని భాగం, పాయసం, ఉడకబెట్టిన పప్పు వంటివి రోజుకు మూడు నుండి ఐదు సార్లు తినిపించాలని, ఉయదాన్నే ఏడు గంట్లోగా బిడ్డకు సూర్యరశ్మిని తాకించాలని సూచించారు. ఈకార్యక్రమాలల్లో ఒడిపిలవంచ, ధన్వాడ, శంకరాంపల్లి సర్పంచ్‌లు కోడి రవికుమార్, అంగజాల అశోక్ కుమార్ నరేష్, యంపిటీసీ బాసాని రవి, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు అనిల్, ఏఎన్ఎం సరోజన, ఆశాలు సంధ్య, అంగన్‌వాడీ టీచర్లు యం.శ్రీలత, సిహెచ్ మౌనిక, రాణి, విమల, అనసూర్య, శ్రీలత, రజిత, సుజాత, జయలక్ష్మి, వసుమతి, త్రివేణీ, బి.విజయ నిర్మల, జి.సువర్ణ, ఆయాలు మంజుల, సునీత, సత్తాబీ, మధునమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ వినోద్, వార్డు సభ్యులు మరియు కిషోర బాలికలు పాల్గొన్నారు.




## డ్రైనేజీలు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

**కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

ప్రధాన రహదారి 5ఫీట్ల ఎత్తు పెంచడం మూలంగా రహదారిని ఆనుకొని ఉన్న ఎస్సీ కాలనీ బోగె రాజలింగు, బోడ ఏడుకొండలు, బోడ రవి, బోడ మల్లయ్య, మహేష్, ఆత్కూరి తిరుపతి, లింగయ్య, శ్రీకాంత్, రమేష్, పెద్ద లింగయ్య, మంతెన రమేష్‌తో పాటు మరికొంత మందికి చెందిన ఇండ్లు తేలికపాటి వర్షానికే ఇండ్లలోకి నీరు చేరడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రకు మాల మహనాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాఅధ్యక్షులు భూపెల్లి రాజు వినతి ద్వారా విన్నవించారు. దీంతో పాములు, తేళ్లు ఇతర ప్రాణాంతకమైన క్రిమికీటకాలు ఇండ్లలోకి చేరుతున్నాయని పేర్కొన్నారు. అంతేగాకుండా కురిసన భారీ వర్షాలకు కొన్ని ఇండ్లు కూడా దెబ్బతిన్నట్లు సూచించారు. కావున కిష్టంపేట నుండి ధన్వాడ బోడ తిరుపతి ఇంటి వరకు డ్రైనేజీ, తొగరి చంద్రయ్య ఇంటి నుండి బోగె శంకర్ ఇంటి వరకు, నలల్బఓతు సుబ్బారావు ఇంటి నుండి పుట్ట శంకర్ ఇంటి వరకు, మారగోని నాగభూషణ్ ఇంటి నుండి ఆకుదారి దుర్గమ్మ ఇంటి వరకు డ్రైనేజీలకు మంజూరు ఇవ్వాలని వినతి ద్వారా కోరారు. దీంతో ప్రధానంగా ఉన్నటువంటి సమస్యలపై పరిష్కారం చూపిన వారవుతారని తెలిపారు.



## శ్రీరామ్ లైఫ్ భీమా చెక్కు పంపిణీ

**పలిమెల(కాటారం), సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



యజమాని మరణించిన తరువాత కూడా ఆకుటుంబాన్ని ఆర్థికంగా నలబెట్టేది కేవలం లైఫ్ ఇన్సూరెన్స్ మాత్రమేనని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం సురేష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన దామెరకుంట రామయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. మృతుడు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పాలసీ చేయగా గురువారం 1,18,700రూపాయల చెక్కును అతని భార్య దామెరకుంట స్వరూపకు కంపెనీ సిబ్బంది అందజేశారు. కాగా మృతుని భార్య మాట్లాడుతూ..ఇన్సూరెన్స్ అమౌంట్ తనకు ఈసమయంలో ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని, బ్రతుకు మీద భోరోసా కల్పించిందని అన్నారు. కార్యక్రమంలో మంథని మేనేజర్ పైడాకుల రమేష్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ కూరతోట కృష్ణమూర్తి, దొడ్ల అశోక్, యూనిట్ మేనేజర్, తడకల మురళి, సేల్స్ ఆఫీసర్ బీరపూరి ప్రతాప్, ముత్యాల రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## వ్యాధుల కాలం..అప్రమత్తంగా ఉండండి



**-వైద్యాధికారి డా.పూనెం రామారావు**

**-శంకరాంపల్లిలో రక్త నమునాల సేకరణ**

**కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

వ్యాధుల కాలం..అప్రమత్తంగా ఉండాలని కాటారం ప్రభుత్వ ప్రాథమిర వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.పూనెం రామారావు తెలిపారు. మండలంలోని శంకరాంపల్లి గ్రామంలో రెండు రోజుల పాటు వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో 72మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కాగా సుమారు 17మందికి గాను రక్త నమూనాలను సేకరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వైద్యధికారి డా.రామారావు మాట్లాడుతూ..సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. ఇంటి పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో పాడైపోయిన పరికరాలు, కొబ్బరి చిప్పలు ఇతరత్రా నిల్వ ఉన్న సామాగ్రి ఉంటే ఎక్కువగా దోమల వ్యాప్తి వేగవంతంగా జరిగి దీంతో అనారోగ్యాల భారిన పడే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరికైనా జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రికి రావాలని, లేదా గ్రామంలో పర్యటిస్తున్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఇప్పటికే గ్రామానికి చెందిన ఓవివాహిత విషజ్వరం భారిన పడి మృతి చెందిన విషయం విధితమే. కాగా వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని గ్రామంలోని ప్రజలకు వైద్య శిభిరాలను ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. వైద్య శిభిరంలో డా.రామారావుతో పాటు స్థానిక సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ కె.రాజు, ఎల్‌టి సాగర్, ఏఎన్ఎంలు సునీత, శ్యామలత, ఆశా కార్యకర్తలు సరిత, పార్వతి, సుజాత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సెగ్గెంపల్లిలో అన్నదానం

**భూపాలపల్లి, సెప్టెంబర్08, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని శ్రీ విఘ్నేశ్వరస్వామి మండపం వద్ద గురువారం సెగ్గెంపల్లి ఎన్‌బికె యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, యూత్ నాయకులు హాజరయ్యారు.

## ఎస్ఐని కలిసిన టిఆర్ఎస్ నాయకులు

**కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



కాటారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న దాసరి సుధాకర్‌ను టిఆర్ఎస్ మండల యూత్ నాయకులు వంగల రాజేంద్ర చారి, శ్రీరాముల రజనీకాంత్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్‌కి శాలువాను కప్పి సన్మానించారు.

## తక్కువ ఖర్చుతో పోషకాలుండే ఆహారం తీసుకోవాలి

**-ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్**

**-గ్రామాల్లో పోషణ మాసోత్సవ ర్యాలీలు**

**మహముత్తారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మహముత్తారం మండలకేంద్రంతో పాటు ములుగుపల్లి గ్రామంలో పోషణ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా మహముత్తారం, ములుగుపల్లి గ్రామాల్లో ర్యాలీలను నిర్వహించి పోషకాహారంపై అవగాహన కల్పించడం జరిగిందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మమత గురువారం తెలిపారు. మహముత్తారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, తల్లులు, ఆశాలు, టీచర్లు అందరూ కలిసి ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు హ్యాండ్ వాష్ కార్యక్రమంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. పోషణ మాసం ప్రతిజ్ఞ చేపించి అవగాహన కల్పించారు. మలుగుపల్లి గ్రామ పంఆచయతీ పరిధిలో పోషణ మాసోత్సవాలలో భాగంగా అంగన్‌వాడీ విద్యార్థులతో ప్లకార్డులు, ప్లెక్సీతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దూలం



మల్లయ్య గౌడ్ పాల్గొని మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. రక్తహీనతను తొలగించడానికి ఐఎఫ్ఏ మాత్రలు వాడాలన్నారు. ప్రతి ఇంటిలో కిచెన్ గార్డెన్‌ను కలిగి ఉండాలని సూచించారు. ఈకార్యక్రమాలలో జెడ్పీటీసీ శారధ, సూపర్‌వైజర్ మమత, పాఠశాల ఉపాధ్యాయులు, ములుగుపల్లి పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, స్వప్న, రాజసమ్మక్క, లక్ష్మి, మరియు మహముత్తారం అంగన్‌వాడీ టీచర్లు,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## మహిళా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిపి పున్నం లక్ష్మీ

**రేగొండ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఎంపిపి పున్నం లక్ష్మి-రవిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గంటి సైదులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. రజక చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనా అధ్యక్షురాలు పున్నం లక్ష్మి-రవి కృతజ్ఞతలు సహకరించిన రాష్ట్ర జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సుకన్య సమృద్ధి యోజనతో బహుళ ప్రయోజనాలు

**-ఈనెల 17 వరకు సుకన్య ఖాతా మహోత్సవం**

**భూపాలపల్లి, సెప్టెంబర్08, ప్రభాతవార్త**

ఆడ శిశువు పుట్టగానే బయకుండా భారత దేశ ప్రధాన మంత్రి బేటి బచావో...బేటి పడావో అనే నినాదంతో ఆడ శిశువు సంరక్షణార్థం సుకన్య సమృద్ధి యోజన పథకంను దేశ వ్యాప్తంగా 15 ఆగస్టు 2015లో ప్రారంభించటం జరిగింది. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 17 వరకు సుకన్య ఖాతా మహోత్సవం కార్యక్రమంకు శ్రీకారం చుట్టడం జరిగిందని తపాల శాఖ భూపాలపల్లి పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గల పేద, మద్య తరగతితో పాటు అన్ని వర్గాలకు చెందిన వారికి అందుబాటులో ఉండే విధంగా గ్రామీణ తపాల కార్యాలయాల ద్వారా ఈ సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తెరవటం జరుగుతుంది.10 ఏళ్ల లోపు ఆడ పిల్లల తల్లిదండ్రులు వారి బంగారు భవిష్యత్ కోసం ఈ పథకంను అమలు చేస్తున్నారు. ఒక అమ్మాయికి ఒక ఖాతా మాత్రమే ఇవ్వటం జరుగుతుంది.

**-సుకన్య ఖాతా ప్రయోజనాలు.....**

సుకన్య సమృద్ధి యోజన ఖాతా తీసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం 7.6 శాతం వడ్డీని చెల్లించనున్నది. ప్రతి మూడు నెలలకోసారి వడ్డీ రేటు భారత ప్రభుత్వ నిర్ణయం మేరకు మార్చబడును. ఖాతా ప్రారంభించిన నాటి నుండి 15 ఏళ్ల పాటు ఖాతాలో డబ్బులను జమ చేసుకునే అవకాశముండగా ఉపసంహారణ గడువు మాత్రం 21 సంవత్సరాలు. పాక్షిక నగదు ఉపసంహారణ పాపకు 18 ఏళ్లు నిండిన తర్వాత వివాహం కోసం మొత్తం డబ్బును వడ్డీతో సహా పొందవచ్చు, పాపకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఉన్నత విద్య కోసం 50 శాతం



పొందే అవకాశం కల్పించారు.

**-ఖాతా ప్రారంభించుటకు నిభంధనలు......**

సుకన్య సమృద్ధి యోజన ఖాతాను కనీసం రూ. 250 తో ప్రారంభించిన అనంతరం ఒక ఏడాదిలో రూ. 250 నుండి రూ. 1,50,000 వరకు జమ చేసుకునే అవకాశముంది. కాగా ఖాతా ప్రారంభించిన నాటి నుండి నగదు జమ 15 ఏళ్ల వరకు చేసుకునే సదూపాయం కల్పించారు. 21 ఏళ్ల అనంతరం వడ్డీతో కలిపి పూర్తి సొమ్ము పొందవచ్చును. ఒక వేళ ఏ కారణం చేత ఇట్టి ఖాతాకు సంబందించిన కనీస నగదు చెల్లించని ఏడల, ప్రతి ఆర్థిక సంవత్సరంలో సంవత్సరానికి కనీస నగదు రూ. 250 లతో పాటు రూ. 50 జరిమాన చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు నెలకు రూ. 1000 చొప్పున చెల్లిస్తే 15 ఏళ్లకు రూ. 1,80,000 చెల్లిస్తుండగా కాలపరిమితి అనంతరం రూ. 5,10,373, అదే విధంగా నెలకు రూ. 5 వేల చొప్పున 5 ఏళ్లకు రూ. 9 లక్షలు చెల్లిస్తుండగా కాలపరిమితి అనంతరం రూ. రూ. 25,51,855 పొందే అవకాశం ఉన్నది.

**-ఖాతా తెరచుటకు అవసరమైన పత్రాలు.......**

స్థానిక తపాల కార్యాలయంలో ఖాతాను తెరచుటకు పాప జనన దృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, తల్లి లేదా తండ్రీ ఆదార్ కార్డు, తల్లి లేదా తండ్రీ, పాప ఫోటోలు మూడు జత చేసి ధరఖాస్తు ఫారం నింపిన అనంతరం ఖాతా పుస్తకంను పొందవచ్చు.

**-బంగారు భవిష్యత్ కోసం ఖాతాలు తెరవాలి.......భూపాలపల్లి పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్**

పదేళ్లలోపు బాలికల బంగారు భవిష్యత్ కోసం తపాల శాఖలో సుకన్య సమృద్ధి యోజన ఖాతాను తెరచటం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకంను అమలు చేసు_్నది. బేటీ బచావో...బేటీ పడావో నినాదంతో సుకన్య ఖాతాల మహోత్సవంను జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా చేపట్టడం జరుగుతుంది. ఈ అవకాశంను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఇట్టి ఖాతాలకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఉంది. ఇప్పటికే ఈ మహోత్సవంను విజయవంతం చేయటం కోసం అన్ని తపాల కార్యాలయాల పరిధిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి చిన్నారుల పేరుతో ఖాతాలను తెరవటం జరుగుతుంది. జిల్లాలోని తపాల శాఖ ఉద్యోగులు, ఓవర్‌సర్ రాజ్‌కుమార్ ఆద్వర్యంలో సుకన్య ఖాతాల మహోత ్సవ కార్యక్రమం ముమ్మరంగా చేపడుతున్నాం.



## ప్రజాదరణ కోల్పోయిన మావోయిస్టులు

**భూపాలపల్లి, సెప్టెంబర్08, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదరణ కోల్పోయిన మావోయిస్టులు వారి మకాంను చత్తీస్‌గడ్‌కు మార్చటం జరిగిందని భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాములు మాట్లాడుతూ 15 ఏళ్ల క్రితం మావోయిస్టులు ప్రజలను ఇబ్బంది పెట్టి మాయమాటలు చెప్పి అభివృద్ధిని అడ్డుకోవటం జరిగిందని, తెలంగాణ వచ్చిన తర్వాత పోలీసులు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండి దగ్గరయ్యారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం అనంతరం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని, విద్య, వైద్యం, రోడ్లు, వ్యవసాయం రంగం గణనీయంగా అభివృద్ధి సాధించిందని అన్నారు. ప్రజలు మావోయిస్టుల ప్రలోబాలకు లొంగరాదని, ప్రశాంతంగా ఉన్న పల్లెలలో చిచ్చు పెట్టడానికి మళ్లీ కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. తెలంగాణలో స్థానం కోల్పోయిన మావోయిస్టులు చత్తీస్‌గడ్‌కు మకాం మార్చగా అక్కడి మావోయిస్టుల మద్య వైరం ఏర్పడిందని అన్నారు.

## ఉద్యోగ నియామక పత్రంను అందజేసిన జీఎం

**భూపాలపల్లి, సెప్టెంబర్08, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 2 గనిలో పని చేస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన డివైఎస్ఈ ఎం రాజేశం భార్య అరుణకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ పత్రాలను గురువారం జీఎం బళ్లారి శ్రీనివాసరావు అందజేశారు. స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అరుణకు జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్ 3 ట్రేనీగా కారుణ్య నియామక పత్రంను అందజేసినట్లు అధికార ప్రతినిధి బి శివకేశవరావు తెలిపారు.

## గ్రంధాలయ చైర్మన్‌కు సన్మానం

**భూపాలపల్లి, సెప్టెంబర్08, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌ను డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్‌గా పదవి భాద్య తలు చేపట్టిన బుర్ర రమేష్‌ను శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సొల్లు రాజశేఖర్, వైస్ ప్రసిడెంట్ దూట తిరుపతి, జనరల్ సెక్రటరి తోటకూరి గణేష్, జాయింట్ సెక్రటరి జుంజుపల్లి నరేష్, ట్రేజరర్ ఆరేపల్లి సంజీవ్, సభ్యులు చాగల రాకేష్, కోట శ్రావన్, అచ్చినేని పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

# సమ్మెను జయప్రదం చేయాలి

**భూపాలపల్లి, సెప్టెంబర్08, ప్రభాతవార్త**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు యాజమాన్యం పరిష్కరించనందున ఈ నెల 9 నుండి చేపట్టే సమ్మె ను విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసి నాయకులు హెచ్చరించారు. గురువారం పట్టణం లోని కామ్రెడ్ కోమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసి నాయకులు కంపేటి రాజయ్య, క్యాతరాజు సతీష్, కుడుదుల వెంకటేష్, బానోతు రాములు మాట్లాడారు. గతంలో సింగరేణి కాంట్రాక్ట్ కారి ్మకులకు సీఎం కేసిఆర్ పర్మినెంట్ చేయటంతో పాటు జీతాలు పెంచు తామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఇచ్చిన హామీని సీఎం కేసిఆర్ నేటి వరకు అమలు చేయలేదన్నారు. కనీసం కార్మిక సంఘాలు జేబీసీసీఐలో చేసుకున్న ఒప్పందం కూడా అమలు చేయటం లేదని, తద్వారా కాంట్రాక్ట్ కారి ్మకుల




బతుకులు చిన్నాబిన్నం అవుతున్నాయన్నారు. గత ఏడాది జూన్ నెలలో కార్మికుల జీతాల పెంపు జీవో నెంబర్ 22 విడుదల చేసి నేటి వరకు గెజిట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు ఇప్పటి వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదని, లాభాల వాటాను సైతం వారికి ఈ సారి అందజేయాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించనందున ఈనెల 9 నుండి సమ్మె చేయటం జరుగుతుందని, సమె ్మను విజయవంతం చేయాలని వారు కోరారు.

## బదిలీ వర్కర్‌లకు ఉత్తర్వుల కాఫీల అందజేత

**భూపాలపల్లి, సెప్టెంబర్08, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో జనరల్ మజ్దూర్‌గా ప్రమోషన్ పొందిన బదిలీ వర్కర్‌లకు ఉత్_ర్వుల కాఫీలను గురువారం గని మేనేజర్ సిహెచ్ వెంకట్రావ్ అందజేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో 2021 సంవత్సరంలో 190 మస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్‌లకు 55 మందికి జనరల్ మజ్దూర్‌గా



పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో గని సంక్షేమాధికారి ఎస్ సాధన్, టిబిజీకేఎస్ ఫిట్ సెక్రటరి కొచ్చెర్ల రవికుమార్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరి మాటేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఎంఎల్ఏ దంపతులకు కృతజ్ఞతలు

**భూపాలపల్లి, సెప్టెంబర్08, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిఆర్ఎస్ నాయకులు, జిఎంఆర్ఎం ట్రస్ట్ పర్యవేక్షకులు బుర్ర రమేష్‌కు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా నియమించినందుకు ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతిలకు టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ నాయకులు కృతజ ్ఞతలు తెలిపారు. పట్టణంలోని టిఆర్ఎస్ భవనంలో గురువారం అసోసియేషన్ అద్యక్షుడు గెద్దెడ రాము ఆద్వర్యంలో బుర్ర రమేష్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి తామంతా వెంట ఉండి నడుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేర సురేష్, పట్టణ అధ్యక్షుడు కొండబత్తుల శంకర్, గౌరవ అధ్యక్షుడు అచ్చ రమేష్, అట్కాపురం సురేందర్, నల్లబెల్లి రమేష్, లక్ష్మణ్, చారి, రాజు, శ్రీను, శేషు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్రసమితి సభ్యుడిగా కట్టెబోయిన శ్రీనివాస్

*గార్ల, సెప్టెంబర్8 ప్రభాతవార్త:*
సిపిఐ రాష్ట్రసమితి సభ్యుడిగా మండల కేంద్రానికి చెందిన వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ రెండవ సారి ఏకగ్రీవంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిపిఐ మండల కమిటి తెలిపింది. గురువారం స్థానిక సిపిఐ పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న మాట్లాడుతు ఉద్యమాల పురిటిగడ్డ ఉమ్మడి ఖమ్మంజిల్లా, నేటి మహబూబాబాద్ జిల్లా గార్లమండల పరిధి మద్దివంచ గ్రామంలో కమ్యూనిస్టు కుటుంబంలో జన్మించారని పెర్కోన్నారు. ఉద్యమపోరులో తన సోదరుడిని కోల్పోయిన, తల్లిదండ్రులు నడుస్తున్న ఎర్రబాటలోనే చిన్నతనం నుండియే విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడిగా ప్రస్థానం ప్రారంభమైందని తెలిపారు. తన19వ యేటనే సిపిఐ మండల కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పార్టి నమ్మిన సిద్దాంతాలకు కట్టుబడి పాఖా లయేటిపై రహదారిబ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని 10 యేండ్లుగా పోరాటాలు నిరహారదీక్షలు చేసి, రెండు దఫాలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేస్తు అలుపెరగని పోరాటాలు సాగిస్తు, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగి



రాష్ట్రసమితి సభ్యుడిగా ఎన్నికకావడం ఎంతో గర్వగంగా ఉందని పెర్కోన్నారు. పార్టి కార్యకర్తలను వెన్నుతట్టి ప్రోత్సహిస్తు, ఉద్యమ పోరాటాల పట్ల సలహ, సూచనలు చేస్తు అండగా నిలుస్తు ధైర్యసహసాలను నింపుతు పార్టి బలోపే తానికి ఎంతగానో కృషి సల్పుతు న్నారన్నారు. రాష్ట్రసమితిలో బాధ్యతలకు సహకరించిన జిల్లా కార్యదర్శి బి.విజయ్‌సారధి, రాష్ట్రనాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక పట్ల జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు హర్షంవ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు

*గార్ల, సెప్టెంబర్8 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఆర్ఎండ్‌బి రోడ్డుకు గుంతలు పడటంతో వాహదారులు, బాటసారులు కొన్ని నెలలుగా అనేక అవస్థలు పడుతున్న క్రమంలో మండల లయన్స్‌క్లబ్ ముందుకు వచ్చి రోడ్డుపై పడిన గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టారు. ఈసందర్భంగా మండల లయన్స్‌క్లబ్ అధ్యక్షులు తునిగర విజయ్ కుమార్ మాట్లాడుతు సత్యనారాయణపురం నుండి డోర్నకల్ వైపు వెళ్ళే ఆర్ఎండ్‌బి రోడ్డుకు గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, క్లబ్ ఆద్వర్యంలో మండల కేంద్రంలో రోడ్డుకు గుంతలను సిమెంటు, ఇసుక కంకరతో పూడ్చి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టడం జరిగిందని తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ఉండటం విగ్రహాలతో నిమజ్జనంకు వెళ్ళే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా ప్రజల కోరిక మేరకు చేపట్టడం జరిగిందని తెలిపారు. గంతలు పూడ్చే కార్యక్రం చేపట్టినందుకు లయన్స్‌క్లబ్ సభ్యులను వాహనదారులు, స్థానిక ప్రజలు అభినందించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరీ రావూక విమల్‌కుమార్ జైన్, ట్రెజరర్ కమల్‌కుమార్ అగ్రవాల్, ఫౌండర్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, యాదవసంఘం జిల్లా అద్యక్షులు సూత్రపు రాజుయాదవ్, మాళోత్ సురేష్, తదితరులున్నారు.

## అన్నదానాలు చేయడం అభినందనీయం

*గార్ల, సెప్టెంబర్8 ప్రభాతవార్త:*



అన్నిదానాలలో కంటే అన్నదానం గొప్పదని గణేష్ మండపాల వద్ద దాతలు సహకారంతో అన్నదానాలు చేయడం అభినందనీయమని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు. మండల కేంద్రంలోని రామాలయం వీధిలో వినాయక కమిటి ఆద్వర్యంలో దాతల సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యమ్రంలో వారు పాల్గొని ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, ఎస్సై బాణోత్ వెంకన్న, తెరాస మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కమిటి సభ్యులతో కలిసి అన్నదానాన్ని ప్రారంభించారు. పుట్టకోట బజారులో శ్రీసిద్ధి గణేష్‌యూత్ ఉత్సవ కమిటి ఆద్వర్యంలో చేపట్టిన అన్నదానం కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అద్యక్షులు, సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ పాల్గొని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు ఉపేందర్‌రెడ్డి, అనిల్, సాయి, ఏసుమల్ల రాజశేఖర్, రాము, సిద్దిగణేష్ యూత్‌కమిటి సభ్యులు సూత్రపు రాజు, రాకేష్, రాజు, తదితరులున్నారు.

## ఓటు నమోదుపై అవగాహన సదస్సు

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆర్డీవో కొమురయ్య, ఉద్యానవన జిల్లా అధికారి సూర్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఓటు హక్కు నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సం॥లు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, అందుకు గ్రామాలలో ఐకెపి మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగభవాని, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీవో తిలక్, ఉపసర్పంచ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధల నడుమ మహా అన్నదానం

*డోర్నకల్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*



గత కొద్ది రోజుల నుండి భక్తి శ్రద్ధల నడుమ మహా అన్నదానం కార్యక్రమాలు మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల వద్ద చేపడుతున్నారు. దానిలో భాగంగానే గురువారం మండలంలోని బూర్గుపాడు గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బజ్జూరి ప్రమీల, ఉపసర్పంచ్ నీలం కృష్ణ, గ్రామస్తులు వంకాయలపాటి నారాయణ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు వరం

### ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్

*చిన్నగూడూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*



ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో సహాయపడుతుందని, డోర్నకల్ ఎమె మ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురు వారం మండలం లోని ఉగ్గంపల్లి గ్రామంలో తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నారని, ఆసుపత్రిలో వైద్యఖర్చు కోసం ఇబ్బందులు పడుతున్న వారికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## రాష్ట్రంలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

### - రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రకు మద్దతు

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*




దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఇలాంటి సమయంలో ప్రజలకు అండగా నేనున్నానంటూ ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జూడో యాత్రకు మద్దతుగా గురువారం జిల్లా కేంద్రం నుండి శనిగపురం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డా॥ మురళీనాయక్ పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర 3570 కిలోమీటర్ల మేర సుమారు 13 రాష్ట్రాల మీదుగా దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కొనసాగడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ యాత్రలో నాయకులు దస్రు నాయక్, యాదవ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, పోతురాజు రాజు, రాంరెడ్డి, మహేందర్ రెడ్డి, అశోక్ గౌడ్, తాళ్లపల్లి జగన్, ప్రసాద్, రజినీకాంత్, విజయలక్ష్మి, ప్రకాశ్ రెడ్డి, ఉదయ్ చందర్, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరు బాట

### - సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ్ సారథి

*మహబూబాబాద్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*



జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస య్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట చేపడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ్ సారధి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 4 నుండి 7 వరకు హైద్రాబాద్‌లో జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతంగా ముగిశాయని, ఇందులో జిల్లా నుండి ఐదుగురికి రాష్ట్ర కమిటీలో స్థానం లభించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రనజా వ్యతిరేక విధానాలను ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి. అజయ్, నలు్ల సుధాకర్ రెడ్డి, తమ్మెర విశ్వేశ్వరరావు, కాటెబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, చింతపల్లి వెంకన్న, వరిపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, సెప్టెంబర్8 ప్రభాతవార్త:*
ముద్ర రుణాలను సద్వినియోగం చేసుకొని లబ్దిదారులు ఆర్ధికంగా ఎదగాలని ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ సూచించారు. ముద్రరుణాలకు ఎంపికైన 12మంది ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ముద్రరుణాల చెక్కులను అందుకున్నారు. తీసుకున్న రుణాలను అందించిన బ్యాంకుకు నెలవాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించి సహకరించి అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిసిసిబి ముద్రలోన్ ఇన్‌చార్జి హనుమ, లబ్దిదారులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, అలవాల శ్రీనివాసరావు, పల్లెబోయిన మోహన్, సిరిమర్తి చంద్రశేఖర్, బాణోత్ మురళికృష్ణ, తానం కొండల్‌రెడ్డి, నాయకులు, తదితరులున్నారు.

# జీవితానికి విద్య ఎంతో వెలుగునిస్తుంది



**పెద్దవంగర,సెప్టెంబర్ 08,ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తి జీవితానికి విద్య ఎంతో వెలుగునిస్తుందని జడ్పీటీసి శ్రీరాం జ్యోతిర్మాయి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ఒకటవ అంగన్వాడి నూతన భవనంలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం వేడుకలకు ముఖ్యఅతిథిగా వచ్చి ఆమె మాట్లాడారు.విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలు బట్టీపట్టడం కాదు ఈ సమాజంలో బతికేందుకు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకోవడం అక్షరాస్యత కిందే వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం అక్కుంగా పెట్టుకుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ,మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్,ఎంపిటిసి ఎదునూరి శ్రీనివాస్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక భిక్షపతి,గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి,ఉప సర్పంచ్ రాము,వార్డు సభ్యులు చిలుక రజిత, సమ్మయ్య,యాకన్న,నాయకులు సుధీర్ బాబు, బానోతు సోమన్న నాయక్,దర్ధరపు యాకయ్య,రాంపాక నారాయణ, సంజీవ, సిద్ధు, అంగాన్ వాడి టీచర్లు తదితరులు పాల్గోన్నారు.

## భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

**తొర్రూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు గణేష్ ఉత్సవాల వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం డివిజన్ కేంద్రాలలో వివిధ ప్రాంతాలలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు నిత్యం అన్నదానాలు, వినాయకుని వివిధ అలంకారాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాఘవ రెడ్డి, కృష్ణ ప్రసాద్, సాయినాథ్, చంద్రకళ, శ్రీవాణి, వెంకన్న, సుభద్ర, శ్రీనివాసాచారి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**నర్సింహులపేట,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :** నేడు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు స్థానిక తహశీల్దార్ విజయకుమార్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24మంది కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్దిదారులకు చేయనున్నారని, ఈ కార్యక్రమానికి లబ్దిదారులతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలయంలో హాజరుకావాలని సూచించారు.

## నాణ్యమైన మిరుపనారును మాత్రమే ఎన్నుకోవాలి

**నర్సింహులపేట,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :** అనుమతులు లేని నర్సరీల నుండి మిరువనారును కొనుగోలు చేయొద్దని,నాణ్యమైన మిరుపనారును మాత్రమే ఎన్నుకుని ఆర్థికంగా నష్టపోకుండా రైతులు చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...రైతులు మిర్చినారును కొనుగోలు చేసుకునేటప్పుడు నర్సరీకి ప్రభుత్వ అనుమతి ఉందో లేదో చూసిన తరువాతనే కొనుగోలు చేయడం మంచిదన్నారు.ఎవ్వరైన అనుమతులు లేకుండా రైతులకు మిరువ నారును విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## వీఆర్ఏలకు అండగా బీఎస్పీ పార్టీ

**నర్సంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వీఆర్ఏల సమస్యల పరిష్కార దిశగా బీఎస్పీ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు ద్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. గురువారం వీఆర్ఏల సమ్మెకు సంఘీభావం తెలిపి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం గత 45 రోజులుగా సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గతంలో 2017 సంవత్సరం ప్రగతి భవన్‌లో 2020-2022 కాలంలో అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను, పేస్కేలు జీవోను అర్హులైన వారికి ప్రమోషన్లు, 56 సంవత్సరాలు నిండిన వారి స్థానంలో వారసులకు ఉద్యోగాలు కల్పించటంతో పాటు వారికి ఉన్న సమస్యలను వెంటనే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ గొడిశాల అశోక్‌గౌడ్, బుర్రి సాగర్, బస్కె అశోక్, భద్రు, బుర్రి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**నర్సంపేట, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** వినాయక నిమజ్జనం కోసం దామెర చెరువు మదన్నపేట చెరువు వద్ద ఏర్పాట్లను డీసీపీ వెంకటలక్ష్మి, ఆర్డీవో పవన్‌కుమార్, ఏసీపీ సంపత్, మున్సిపాలిటీ చైర్మన్ గుంటి రజిని కిషన్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం కొనసాగాలని అందుకు నగరపంచాయతీ పూర్తి ఏర్పాట్లను చేయడం జరిగిందని మండప నిర్వాహకులు, యువత ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా భక్తి శ్రద్ధలతో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వినాయక నిమజ్జనం కొనసాగించాలన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీ చేపట్టారు. గ్రామానికి చెందిన పెద్దమ్మల సతీష్ తనవంతు సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. విద్యార్థులకు కావల్సిన పెన్నులు, పెన్సిళ్ళు, నోట్‌పుస్తకాలు వారికి అందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఉపాధ్యాయులు, పూజారి సురేందర్‌గౌడ్, గ్రామస్తులు, యువకులు, తూటి రమేష్, మహేందర్, కొరెడ్ల శివ, కేశబోయిన సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జన వేడుకల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేందర్ పేర్కొన్నారు. నేడు గణపతి నిమజ్జనాన్ని పురస్కరించుకొనిమండల ప్రజలకు భక్తులకు పలు సూచనలు భారీ చేశారు. నిమజ్జన ర్యాలీలో విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నారులను వృద్ధులను చెరువుల వద్దకు తీసుకపోకూడదని అన్నారు. నిమజ్జనాన్ని మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు పూర్తి చేయాలన్నారు. రాత్రి వేళల్లో పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా డిజే సౌండ్లు ఏర్పాటు చేయడం నేరమన్నారు.ఇందుకు భక్తులు సహకరించి నిమజ్జన వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు.

# తొర్రూరు వార్త

## చనిపోయిన మేకలకు పోస్టుమార్టం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రం చెన్నారావుపేటలో చనిపోయిన మేకలకు పశువైద్యులు గురువారం పోస్టుమార్టం నిర్వహించారు. మండలంలోని బోడమాణిక్యతండా గ్రామానికి చెందిన భూక్యా పూలుకు చెందిన మేకలు రెండు రోజుల క్రితం చనిపోయిన విషయం తెలిసిందే. పశువైద్య సిబ్బంది వేసిన ఇంజక్షన్ల మూలంగానే మేకలు చనిపోయి తీవ్రంగా నష్టపోయాయని బాదితులు పేర్కొన్నారు. కాగా ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని బాదితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వాటికి పోస్టుమార్టం చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు చెన్నారావుపేట పశువైద్య కేంద్రంలో ఉప్పరపల్లి పశువైద్యాధికారిని రాధిక సమక్షంలో మేకలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో తీసుకున్న నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు తరలించడం జరుగుతుందని అందులో వచ్చిన రిపోర్టు ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణనాధుడు

- ఘనంగా గణనాధుడి శోభయాత్ర



**నల్లబెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** గత 9 రోజులుగా వినాయక నవరాత్రి ఉత్సవాలను మండలంలోని అన్ని గ్రామాలలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గణనాధుల విగ్రహాలతో శోభయాత్ర నిర్వహించి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం ప్రతి గ్రామంలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించడంతో పాటు సూచనలు చేశారు. మొత్తానికి గణనాధుడు గంగమ్మఒడిలోకి చేరుకోవడంతో భక్తులు ఆనందోత్సాహాలతో ముందుకు సాగారు.

## ప్రతి విద్యార్థి చదువుకోవాలి

**దుగ్గొండి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి ఒక్కరు చదువుకుంటే భవిష్యత్‌లో మంచి మార్గం చూపిస్తుందని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తొగర్రాయి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి నందిని, రెండో బహుమతి శ్వేత, మూడో బహుమతి సమనిత్వలు సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మశ్రీ, ఉపాధ్యాయులు, కే. సుశీల, ఎన్.రఘు, వెంకటేశ్వర్లు, ఈదర వీరస్వామి, తిరుపతిరెడ్డి, దీపిక, రమాదేవి, అంగన్‌వాడి టీచర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## అనాధ బాలికకు ఆశ్రయం

*గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*

మండలంలోని బొద్దుగొండ గ్రామానికి చెందిన ఓ అనాధ బాలికను చైల్డ్ వెల్ఫేర్ కమిటి వారు చేరదీసి ఆశ్రయం కల్పించిన సంఘటన గురువారం జరిగింది. బాలిక విశయం తెలుసుకొని ఆమెను చేరదీసి బాల సహాయ కిట్టును అందజేసినట్లు జిల్లా సిడబ్ల్యుసి సభ్యుడు డాక్టర్ అశోక్ తెలిపారు. ప్రభుత్వ పరంగా ఈ బాలికకు అందాల్సిన సౌకర్యాల గురించి ప్రభుత్వానికి తమ కమిటీ ద్వారా సిఫారసు చేస్తామన్నారు. బాలిక చదువు, సంరక్షణ వ్యవహారాన్ని ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలు అనాధలు కారని వారు ప్రభుత్వ అతిథులని ఆయన పేర్కొన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సకల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ నరేష్, సోషల్ వర్కర్ వెంకన్న, కౌన్సిలర్ రమేష్ పాల్గొన్నారు.

## గణపతి వేడుకల్లో ముగ్గుల పోటీ

*గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం సమీపంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం మండపం వద్ద ముగ్గుల పోటీ నిర్వహించారు. తహసిల్దార్ అశోక్‌కుమార్ ఈ పోటీలను ప్రారంభించారు. ముగ్గుల పోటీల్లో బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన బోడ సరిత, ఎల్లంపేటకు చెందిన గండి శిరీష, ప్రభుత్వ కళాశాల విద్యార్థిని బానోతు కావేరిలు వేసిన ముగ్గులకు వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందినట్లు నిర్వాహకుడు కప్పల అనిల్ తెలిపారు. తహసిల్దార్ చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రధానం చేసినట్లు తెలిపారు.

## గూడూరులో విఆర్ఎల రాస్తారోకో

*గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ విఆర్ఎలు గూడూరులో గురువారం పెద్దెత్తున రాస్తారోకో చేపట్టారు. విఆర్ఎలకు పేస్కేలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చిన సిఎం ఆ దిశగా చర్యలు చేపట్టడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ గత 46 రోజులుగా విఆర్ఎలు సమ్మె కొనసాగిస్తున్న విశయం తెలిసిందే. అసోసియేషన్ పిలుపు మేరకు జిల్లాలోని 16 మండలాల నుండి గూడూరుకు తరలివచ్చిన విఆర్ఎలు తహసిల్ కార్యాలయం నుండి ప్రధాన రహదారిపై బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో బైఠాయించి రాస్తారోకో జరిపారు. ప్రభుత్వం తమ సమస్యలపై ఇప్పటికైనా స్పందించని పక్షంలో తమ ఆందోళలనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల జిల్లా జెఏసి నాయకులు బెజ్జం భరత్‌కుమార్, కూరాకుల శ్రీవాత్సవ, దూకుంట్ల శ్రీనివాస్, జుంకీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో మహిళ మృతి

*కేసముద్రం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*



విద్యుద్ఘాతంతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని మహమూద్ పట్నం శివారు తౌర్యతండాలో గురువారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన గుగులోతు భద్రమ్మ (38) అనే మహిళ తన ఇంట్లో ఫ్యాను వైర్లు సరి చేస్తుండగా ఒక్కసారిగా విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది. పదిహేనేళ్ల క్రితం ఈమె భర్త ఆలు కూడా మృతి చెందగా వారి ఇద్దరు కుమారులు సురేష్, నరేష్‌లు ఒంటరివారయ్యారు.

## ఇటుక నెత్తిన పడి గాయపడిన పంచాయతి ఉద్యోగి

*గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*



ఇంటి వద్ద కోతులను కొట్టే క్రమంలో సిమెంటు ఇటుక పెల్ల నెత్తిమీద పడి గూడూరు గ్రామపంచాయితి ఉద్యోగి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం జరిగింది. గ్రామపంచాయతిలో ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వహిస్తున్న బత్తుల వెంకటయ్య చంద్రుగూడెంలోని తన ఇంటి వద్ద ఉన్న సమయంలో డాబాపైకి కోతులు రావడంతో వాటిని కొట్టే ప్రయత్నం చేసాడు. అవి ఒక్కసారిగా పరిగెత్తుతున్న క్రమంలో సిమెంటు పెల్ల ఊడి వెంకటయ్య తలపై పడింది. ఈ సంఘటనలో వెంకటయ్య తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతడిని కుటుంబ సభ్యులు స్థానిక సిహెచ్‌సికి తరలించారు. కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటయ్యను సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఎంపిటిసి సభ్యుడు కత్తి స్వామి పరామర్శించారు.

## అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్లు

*కేసముద్రం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఆసరా పెన్షన్లు అందిస్తుందని, పెన్షన్లు రాలేదని ఎవరు అధైర్య పడవద్దని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. కేసముద్రం మండలంలోని అర్పనపల్లి, ఉప్పరపల్లి, కాట్రపల్లి, దన్నసరి, బిచ్యానాయక్‌తండా, సబ్‌స్టేషన్‌తండాలలో నూతనంగా పెన్షన్లు మంజూరైన వారికి ఎమ్మెల్యే గురువారం మంజూరు పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఆసరా పెన్షన్లు అందజేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వోలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాధ్‌రెడ్డి, వైస్‌ఎంపిపి, పిఎసిఎస్ చైర్మన్లు, ఎంపిటిసి సభ్యులు, గ్రామసర్పంచ్‌లు, టిఆర్ఎస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ల కొనసాగింపుపై హర్షం

*కేసముద్రం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్లను ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగింపు కొరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూటికంటి మధుగౌడ్ హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1654 మంది గెస్ట్ లెక్చరర్లు పని చేస్తున్నారని, వారిని ఈ విద్యాసంవత్సరంలో చివరి పనిదినం వరకు కొనసాగింపు చేస్తూ ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. గెస్ట్ లెక్చరర్లుగా పాత వారినే కొనసాగించాలని, సబ్జెక్ట్ లెక్చరర్లు లేని చోట కొత్తగా నోటిఫికేషన్ల ద్వారా ఎంపిక చేయాలని కోరారు. గెస్ట్ లెక్చరర్ల కొనసాగింపుకు సహకరించిన ముఖ్యమంత్రి కెసిఆర్, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిలతో పాటు ఇంటర్‌బోర్డు అధికారులకు, జెఎసి నాయకులకు, సంఘ నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు రాంప్రసాద్, సుధాకర్, గడ్డం రాజశేఖర్, నారాయణ, సుధాకర్, శ్రీనివాస్, దయానంద్, యాకుబ్, హనుమ, రాజేష్, నాగశ్రీ, స్పందన పాల్గొన్నారు




## ఘనంగా జిల్లాపరిషత్ చైర్మన్ కోరంకనకయ్య జన్మదిన వేడుకలు

*గార్ల, సెప్టెంబర్8 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరంకనకయ్య జన్మదిన వేడుకలు టిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి షేక్ యాకూబ్‌పాష ఆద్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూసెంటర్‌లో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఇల్లందు మార్కెట్ కమిటి మాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు,లు ముఖ్య అతిథులుగా పాల్గొని జన్మదిన కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చిఇకత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణి చేశారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నతపదవులు అలంకరించి ప్రజలకు సేవలందించాలని కోరారు. టిఆర్ఎస్వి ఇల్లందు నియోజక వర్గ ప్రధానకార్యదర్శి యాకూబ్‌పాష, టిఆర్ఎస్వి మండల అద్యక్షులు భూక్య రాంసింగ్, వార్డుసభ్యులు పల్లెబోయిన నాగరాజు, మండల నాయకులు బాదావత్ రవి, మండాశ్రీనుగౌడ్, అంబేద్కర్ యువజన సంఘం మండల అద్యక్షులు లెనిన్, టిఆర్ఎస్ కార్యకర్తలు సతీష్, శ్రీకాంత్, ప్రవీణ్, తదితరులున్నారు.

## తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

*కేసముద్రం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*



తల్లికి కూతురు తల కొరివి పెట్టిన సంఘటన మండలంలోని అయ్యగారుపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. అయ్యగారుపల్లి గ్రామానికి చెందిన రామరాజు సంధ్య అనే మహిళ అనారోగ్యంతో భాధ పడుతూ గురువారం మృతి చెందింది. మృతురాలు సంధ్యకు ఇద్దరు కూతుళ్లే ఉండగా అంత్యక్రియల్లో చిన్నకూతురు శ్రీనిధి తల్లికి తలకొరివి పెట్టింది. ఈ సంఘటన స్థానికులను కన్నీరు పెట్టించింది.

## వినాయక మండపం వద్ద అన్నదానం

*కేసముద్రం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ఆర్యవైశ్యభవన్‌లో శ్రీ వరసిద్ది వినాయక మండపం వద్ద గురువారం మహా అన్నదానం నిర్వహించారు. పట్టణానికి చెందిన కరివేదుల కృష్ణారెడ్డి, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు వోలం సందీప్, ప్రసాద్, మధుకర్, శ్రీనివాస్, యాకుబ్‌రెడ్డి, శేఖర్, ఉపేందర్, రాజు, సురేందర్ పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

### - ఆర్డీవో రమేష్

*తొర్రూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*

వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆర్డీవో రమేష్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని పెద్దచెరువు డిఎస్పీ రఘుతో కలిసి ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జన సమయంలో ప్రతి ఒక్కరు సహకరించి భక్తి శ్రద్దలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్సై సతీష్, మున్సిపల్ కమీషర్ గుండెబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తాత్కలిక రహదారికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన కలెక్టర్

## విద్యార్థులకు బోధించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా







**కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని గంగారం గ్రామంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలోని విద్యార్థులతో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ఆహ్లాదంగా గడిపారు. గణితం, ఆంగ్లం, భౌతిక శాస్త్రం సబ్జెక్టులలో 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను పరీక్షిస్తూ కలెక్టర్ గణితం, భౌతిక శాస్త్రాలలో పాఠాలు బోధించారు. గురువారం తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళశాలను సందర్శించిన కలెక్టర్ కీ.శే చీర్ల లచ్చిరెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్తుల కోసం బహుకరించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. పాఠశాల విద్యార్తులకు ఉపయోగపడే విధంగా మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరించినందుకు సౌజన్య హరీష్ రెడిడ్లను కలెక్టర్ అభినందించారు. అనంతరం పాఠశాల దగ్గరలో గల పల్లె ప్రకృతి వనాన్ని కలెక్టర్ సందర్శించారు. గ్రామానికి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు కేటాయిస్తామని తెలిపారు. మోడల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్తులతో జిల్లా కలెక్టర్ కాసేపు ఆహ్లాదకరంగా గడిపారు. గణితం, భౌతిక శాస్త్రం, ఆంగ్లం సబ్జెక్టులలో విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలిస్తూ, సందేహాలను నివృత్తి చేస్తూ కలెక్టర్ పాఠాలు బోధించారు.

అనంతరం స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైన రేగులగూడెం–గోపాలపూర్ గ్రామాల మధ్య గల రహదారిని కలెక్టర్ పరిశీలించి, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా వెంటనే తాత్కలిక రహదారి ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలో సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామంలో తెగిపోయిన చెరువు కట్టను పరిశీలించారు. చెరువు కట్ట పున:నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావు, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఎంపిపి పంతకాని సమ్మయ్య, యంపిటీసీలు, సర్పంచ్‌లు దోమ రాహూల్ రెడ్డి, వేమునూరి రమేష్ రెడ్డి, తెప్పెల దేవేందర్ రెడ్డి, సాథనిక ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ఈ ఏడాది హరితాహారం లక్ష్యం పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం హరితాహారం లక్ష్యాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ నాటిన మొక్కలు సజీవంగా ఉండేలా రక్షణ చర్యలు చేపట్టాలని, పల్లెప్రకృతి వనాలు, బృహత్ పల్లెప్రకృతి వనాలకు నీటి వసతి కల్పించాలని మొక్కల రక్షణకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీ భవనాలలో మరుగుదొడ్లు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా, గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి సన్యాసయ్య, జిల్లా పరిషత్ సీఈవో రమాదేవి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## సమీక్షా సమావేశంలో పీఓ అంకిత్



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రాజెక్టు అధికారి అంకిత్ (ఐఏఎస్) గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ అంకిత్ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తులను అధికారులు పరిష్కరించి దరఖాస్తుదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు,ఎస్‌డీసీ శ్రీరాములు,డీడీ సీడబ్ల్యూ పోచం, ఎస్‌ఓ రాజ్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డా. క్రాంతి కుమార్, పీఏఓ లక్ష్మీ ప్రసన్న, పీహెచ్‌వో రమణ, ఏడి భారతి,ఏటీడీఓ భాస్కర్, పెసా కో ఆర్డినేటర్ ప్రభాకర్, డీసీఓ గురుకులం పీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

ప్రభుత్వం పేద విద్యార్థుల విద్య కోసం వేల కోట్లు ఖర్చు చేసి, కార్పోరేట్ స్థాయి విద్యనందించడానికి కృషి చేస్తుంటే పాఠశాలను నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం మూలంగా విద్యార్థులు అసౌకర్యాలకు గురి కావాల్సి వస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఏంజేపి గురుకుల ప్రిన్సిపాల్ శీలారమనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలకేంద్రంలోని మహత్మా జ్యోతి బా గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులను, భోజన శాల, తరగతి గదులను, పిల్లల హాజరు శాతం, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులు, పాఠశాల ఆవరణ, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడం, పాఠశాల నిర్వహిస్తున్న తీరుపట్ల ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నేరుగా విద్యార్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలో ఎలాంటి సమస్య ఎదురైన తనకు ఫోన్ చేయాలని విద్యార్థులకు ఎమ్మెల్యే తన వ్యక్తిగత ఫోన్ నంబర్ ఇచ్చారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, పాఠశాలకు సరిపడా నీరు అందేవిధంగా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ డిఈ పరమేశ్వరిని ఆదేశించారు. విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి యార సుజాత–సంజీవరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నర్సింగరావు, తాసీల్దార్ సుమన్, స్థానిక సర్పంచ్ మోటే ధర్మరావు, మండల పార్టీ అధ్యక్షుడు బల్గురు తిరుపతి రావు తదితరులు ఉన్నారు.





# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

## వ్యాక్సినేషన్, బూస్టర్ డోస్ త్వరగా పూర్తి చేయాలి

## పంచాయతీలు నేషనల్ అవార్డుకి దరఖాస్తు చేసుకోవాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**

ప్రజలు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక ్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఐటిడిఏ పీఓ అంకిత్, డిఎఫ్ఓ ప్రదీప్ కుమార్ శెట్టిలతో కలిసి మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, మెడికల్, ఫారెస్ట్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యాకి ్సనేషన్ 100 శాతం రెండో డోస్, బూస్టర్ డోస్ వారంలో పూర్తి చేయాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తులు మండలాల వారిగా రిపోర్టు రూపొందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. నేషనల్ పంచాయతీ అవార్డుల కార్యక్రమం గురించి జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 174 గ్రామపంచాయతీలు 9 మండలాలు ఈ పోటీలలో పాల్గొనాలని, 9 కేటగిరీలలో అవార్డులను ఎంపిక చేస్తున్నట్లు ఆయన సూచించారు. గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో పోటీలు నిర వ్రహించడం జరుగుతుందని పోటీలో గెలుపొందిన పంచాయతీలకి ఏప్రిల్ 24వ తేదీన అవార్డుల పంపిణీ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ అవార్డులు మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యకరమైన, బాలల స్నేహపూర్వక, నీటి సమృది, పచ్చదనం పరిశుభ్రత, స్వయం సమృద్ధి, మౌళిక సదుపాయాలు, సామాజిక భద్రత, మంచి పరిపాల, మహిళా స్నేహపూర్వక పంచాయతీలుగా 9 కేటగిరిలలో పోటీలలో పాల్గొనాలని, వీటిలో 3 బెస్ట్ అవార్డులను ఎంపిక చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వాటిని రాష్ట్ర స్థాయిలో పోటీలలో పంపడం, రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వాటిని జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ నెల 10వ తేదీ నుండి ఆన్ లైన్ ద్వారా పోటీలో పాల్గొనాలని తెలిపారు. కాగా ఇదే సమావేశంలో పోలింగ్ బూత్‌లలో తక్కువ ఓటర్ నమోదు అయిన ములుగు, జంగాలపల్లి, మంగపేట, కమలాపూర్, పొద్మూర్, దుబ్బగూడెం, పోలింగ్ బూత్‌లలో ఫారం 6 బి ఈ గ్రామాలలో త్వరగా ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేష్, డిఆర్ఓ కె. రమాదేవి, జడ్పీ సీఈఓ ప్రసన్న రాణి, జిల్లా వైద్యాధికారి డా. అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డిపిఓ వెంకయ్య, మండలాల ప్రత్యేక అధికారులు భాగ్యలక్ష్మి, తహసీల్దార్లు ఎం. సత్యనారాయణ స్వామి, ఎం. శ్రీనివాస్, సంజీవ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు కోసం గ్రామాల్లో పోలీసుల ఆరా

**కొత్తగూడ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

మావోయిస్టులు గ్రామాల్లోకి చొరబడుతే వెంటనే సమాచారం ఇవ్వాలని కొత్తగూడ ఎస్సై నగేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీఆర్‌పీఎఫ్ బలగాలతో దుర్గారం, గోవింధాపురం గ్రామాల్లో తనిఖీలు చేశారు. ఆ గ్రామాల ప్రజలతో ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్ నుండి తెలంగాణలో ఉనికి చాటుకోవడానికి మావోయిస్టులు వస్తున్నట్లు సమాచారం ఉందని,వారికి ఎలాంటి సహాకారం ఇవ్వకూడదని,ఎవరైన పహాకరించినట్లు తెలిస్తే వారికి చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. మావోయిస్టుల చిత్ర పటాలకు లక్షల్లో రివార్డులు తెలుపుతూ ప్రజలకు చూపారు.ఈ ఫోటోలో ఉన్న వారు మీగ్రామానికి వచ్చినట్లైతే వెంటనే పోలీసులకు తెలుపాలని, చెప్పినవవారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.మావోయిస్టులతో ఏగ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు కాని అమాయక ప్రజల ప్రాణాలే పోయాయని అన్నారు.15 సంవత్సరాల నుండి ఈ ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు ఎటుపోయారు ఇప్పుడు ఈ ప్రాంతాలకు వచ్చి మీమున్నామని మీకు సహకారం చేస్తానంటే మీరు నమ్ముతారా అని ప్రజలను ప్రశ్నించారు.ఛత్తీస్‌ఘడ్ ప్రాంతానికి పోయి తలదాచుకున్నప్పుడు ఈ ప్రజల పరిస్థితి గుర్తుకు రాలేదా మీ ప్రాణాలు కాపాడుకోవడానికి మీరు వెళ్తె మళ్లీ ఈ ప్రాంతంలో ఉనికి చాటుకోవడానికి మీరు మళ్లీ మాప్రాంతాలకు వస్తే మీము ఎలా సహకరించాలి అని మావోయిస్టులను నిలదీసి అడగాలని ప్రజలకు హెచ్చరించారు. వారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

